


KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా సంపుటి : 11 సంచిక : 206 సోమవారం 27 జులై 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar


## నేటి నుంచి ఇంటింటికి

# తెలుగుదేశం

- 45 రోజుల పాటు ప్రభుత్వ విజయాలు ప్రజల్లోకి
- పార్టీ ముఖ్య నేతలు, ఎంపీలతో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్
- రెండేళ్ల పాలనపై ఇంటింటి ప్రచారం, ఇతర అంశాలపై నేతలకు సీఎం దిశానిర్దేశం
- రేపటి నుంచి డోర్ టు డోర్ కార్యక్రమం చేపట్టనున్న టీడీపీ
- వైఎస్సార్సీపీ నాయకులతో వేదిక పంచుకోవద్దు




**అమరావతి**

గొడ్డలి పార్టీ నేతలతో వేదికలు పంచుకోవద్దని తెలుగుదేశం నేతలకు ఆ పార్టీ అధినేత చంద్రబాబు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. గత ప్రభుత్వ విధ్వంసకర విధానాలను ప్రజల్లో ఎండగట్టడమే లక్ష్యంగా సోమవారం నుంచి 45 రోజు ల పాటు "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. కేవలం డబ్బుతోనే ఎన్నికల్లో గెలవలేరనే విషయాన్ని 2024 ఫలితాలు నిరూపించాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా శ్రేణులంతా కదలాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. కార్యక్రమ నిర్వహణపై మంత్రులు, ప్రజాప్రతినిధులు, నేతలు, కార్యకర్తలతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన విజయాలు ప్రజల్లోకి తీసుకెళ్లటమే లక్ష్యంగా రేపటి నుంచి చేపడుతున్న "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమంపై టీడీపీ అధినేత చంద్రబాబు శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. - మిగతా3లో



## విద్యార్థుల డిమాండ్ న్యాయమైనదే

- 'విద్యార్థులపై జరిగిన క్రూరమైన దాడికి బాధ్యులెవరుల'
- అమిత్ షాకు రాహుల్ గాంధీ లేఖ
- జులై 20న నిరసనల్లో విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యపై కేంద్ర హోంమంత్రికి రాహుల్ గాంధీ లేఖ
- పెల్లెట్ గన్స్ వినియోగానికి అనుమతి ఇచ్చింది ఎవరో వెల్లడించాలని డిమాండ్



## ఏపీలో 49కి చేరిన కరోనా యాక్టివ్ కేసులు

- అప్రమత్తమైన వైద్య ఆరోగ్యశాఖ
- రాష్ట్రంలో కొత్తగా 10 పాజిటివ్ కేసులు నమోదు
- మొత్తం 49కి చేరిన కరోనా బాధితుల సంఖ్య
- 14 జిల్లాలకు పాకిన వైరస్
- తూర్పుగోదావరిలో అత్యధికం
- ఇప్పటివరకు నలుగురు మృతి

**విశాఖపట్నం**

రాష్ట్రంలో కరోనా మహమ్మారి మళ్లీ కలకలం రేపుతోంది. రాష్ట్రవ్యాప్తంగా క్రమంగా కోవిడ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. తాజాగా రాష్ట్రంలో యాక్టివ్ కేసుల సంఖ్య 49కి చేరింది. ఈ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అధికారికంగా బులెటిన్ విడుదల చేసింది. కేసుల సంఖ్య పెరుగుతుం డటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధి కారులు హెచ్చరిస్తున్నారు. రాష్ట్రంలో శనివారం ఒక్కరోజే కొత్తగా 10 పాజిటివ్ కేసులు నమోద య్యాయి. ఇందులో అత్యధికంగా గుంటూరు జిల్లాలో ముగ్గురు కోవిడ్ బారిన పడ్డారు. ఎన్టీఆర్ జిల్లాలో ఇద్దరికి వైరస్ సోకింది. అలాగే అల్లూరి సీతారామరాజు, - మిగతా3లో



## కార్గిల్ వీరుల శౌర్యం దేశానికి స్ఫూర్తి

- విజయ్ దివస్ వేళ ప్రధాని మోదీ నివాళి
- కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమర జవాన్లకు రాష్ట్రపతి, ప్రధాని మోదీ ఘన నివాళి
- అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో సైనికులు చూపిన పరాక్రమం దేశానికి గర్వకారణమని వ్యాఖ్య

## భారత రైల్వేలో కొత్త శకం

- విజయవంతంగా పరుగులు పెట్టిన హైడ్రోజన్ రైలు
- దేశంలో తొలి హైడ్రోజన్ రైలు ట్రయల్ రన్ విజయవంతం
- 1,200 కిలోమీటర్లు ప్రయాణించి 3,200 లీటర్ల డీజిల్ ఆదా
- పొగకు బదులుగా నీటి ఆవిరిని మాత్రమే విడుదల చేసే టెక్నాలజీ
- ఇది పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానమని, మేధో హక్కులు భారత్‌వేనని ప్రకటన
- త్వరలోనే ఢిల్లీ మార్గంలోనూ ప్రయోగాత్మక పరుగులు




## ఎక్స్‌ప్రెస్‌లుగా ఆర్డినరీ బస్సులు



- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- పల్లెవెలుగు బస్సులు ఎక్స్‌ప్రెస్‌లుగా
- అవసరం, డిమాండ్ పేరు చెబుతున్నఆర్టీసీ అధికారులు
- ఆర్డినరీ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం వల్ల ఆలస్యంగా గమ్యస్థానాలకు

**హైదరాబాద్**

ఆర్టీసీ అధికారులు పల్లెవెలుగు బస్సులను ఎక్స్‌ప్రెస్‌లుగా మార్చేస్తున్నారు. ఆర్డినరీ బస్సులకు ఎక్స్‌ప్రెస్ బోర్డులు పెడుతున్నారు. అవసరం, డిమాండ్ పేరుతో ప్రయాణికులను ఏమార్చుతున్నారు. దీంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులు - మిగతా3లో



## పాక్ చేసే ఎలాంటి దుస్సాహసానికైనా ఊహించని స్థాయిలో బదులిస్తాం

- కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ద్రాస్‌లో అమర జవాన్లకు రక్షణ మంత్రి నివాళి
- భారత్ సార్వభౌమత్వాన్ని సవాలు చేసే ప్రతి చర్యకు కఠిన ప్రతిస్పందన ఉంటుందని హెచ్చరిక
- కార్గిల్ యుద్ధం కేవలం సైనిక, దౌత్య విజయం మాత్రమే కాదు
- భారత జవాన్ల అజేయ సాహసం, అసాధారణ వీరత్వాన్ని ప్రపంచం మొత్తం చూసిన చారిత్రక ఘట్టం

## ఏపీకి మరో భారీ

# పెట్టుబడి

- రూ.1,250 కోట్లతో అయస్కాంతాల తయారీ పరిశ్రమ
- తిరుపతి జిల్లా మేనకూరు పారిశ్రామికవాడలో ఎన్ఏఎన్ గ్రీన్‌మెంట్ సంస్థ ప్రాజెక్టు
- జపాన్ సాంకేతిక పరిజ్ఞానంతో నియోడైమియం ఐరన్ బోరాన్ అయస్కాంతాల తయారీ
- మొదటి దశలో 1200 టన్నుల ఉత్పత్తి



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామికాభివృద్ధి వేగవంతమైంది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. ఈ క్రమంలో తిరుపతి జిల్లాకు మరో భారీ ప్రాజెక్టు రానుంది. జిల్లాలోని మేనకూరు పారిశ్రామికవాడలో ఆధునిక సాంకేతికతతో కూడిన అయస్కాంతాల తయారీ పరిశ్రమ ఏర్పాటు కానుంది. ప్రముఖ సంస్థ ఎన్ఏఎన్ గ్రీన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ భారీ ప్రాజెక్టును నెలకొల్పనుంది. ఇందుకోసం రూ.1,250 కోట్లను పెట్టుబడిగా పెట్టనుంది. ప్రస్తుతం దేశంలో ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ పరిశ్రమలు వేగంగా విస్తరిస్తున్నాయి. ఈ పరిశ్రమలకు అవసరమైన నియోడైమియం ఐరన్ బోరాన్ అయస్కాంతాలను ఇప్పటి వరకు పూర్తిగా విదేశాల నుంచే దిగుమతి చేసుకుంటున్నారు. దీనివల్ల విదేశీ మారకద్రవ్యం భారీగా ఖర్చవుతోంది. ఈ సమస్యకు చెక్ పెడుతూ ఎన్ఏఎన్ గ్రీన్‌మెంట్ సంస్థ మేనకూరులో - మిగతా3లో

## 114 రఫేల్ యుద్ధ విమానాల డీల్

- ఫ్రాన్స్ నుంచి క్లారిటీ వచ్చేది అప్పుడే!
- 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలు ప్రతిపాదన పంపిన భారత్
- ఆగస్ట్ నెల మధ్య నాటికి అధికారిక సమాధానం ఇవ్వనున్న ఫ్రాన్స్
- 94 రఫేల్ ఫైటర్ జెట్లు భారత్‌లోనే తయారయ్యే అవకాశం



# 13 వేలమంది బాలికలతో 'థింసా' నృత్యం

ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నం నెరవేరుతోంది. భోగాపురంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన 'అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం' ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధమైంది. ఆగస్టు 1వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ విమానాశ్రయాన్ని అట్టహాసంగా ప్రారంభించనున్నారు. ఈ చారిత్రక ఘట్టంలో రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం పాల్గొననున్నారు. ప్రధాని మోదీ, సీఎంలకు కనీవినీ ఎరుగని రీతిలో ఘన స్వాగతం పలికేందుకు ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది.



గిరిజన సంప్రదాయం ఉట్టిపడేలా : ప్రధాని మోదీకి ఉత్తరాంధ్ర గిరిజన సంప్రదాయ ఆచారాలు ఉట్టిపడేలా స్వాగతం పలకాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా అరకు ప్రాంతానికి చెందిన ప్రసిద్ధ 'థింసా' నృత్యాన్ని భారీ స్థాయిలో ఏర్పాటు చేస్తున్నారు. 13 వేల మంది గిరిజన బాలికలు, మహిళలతో మహా థింసా నృత్యాన్ని ప్రదర్శించనున్నారు. ప్రధాని విమానాశ్రయానికి చేరుకోగానే ఈ భారీ బృందం నృత్యంతో ఘనంగా స్వాగతం పలుకుతుంది.

మూడు జిల్లాల నుంచి కళాకారులు : ఈ థింసా నృత్య ప్రదర్శన కోసం మూడు జిల్లాల నుంచి గిరిజన బాలికలను ఎంపిక చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి 6 వేల మంది, పార్వతీపురం మన్యం జిల్లా నుంచి 5 వేల మంది, పోలవరం జిల్లా నుంచి 2 వేల మంది బాలికలు ఈ నృత్యంలో పాల్గొంటారు. అరకులోయ, పాడేరు, పార్వతీపురం తదితర ప్రాంతాల నుంచి వచ్చే ఈ కళాకారుల కోసం అధికారులు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు.

ఐటీడీఏ ఆధ్వర్యంలో పర్యవేక్షణ : ఈ భారీ సాంస్కృతిక కార్యక్రమాన్ని ఐటీడీఏ అధికారులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఇంతపెద్ద సంఖ్యలో విచ్చేస్తున్న గిరిజన థింసా కళాకారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వారికి భోజనం, రవాణా, వసతి తదితర సౌకర్యాల్లో ఎలాంటి లోటు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.

ఏర్పాట్లపై మంత్రుల ఉన్నతస్థాయి సమీక్ష : ప్రధాని మోదీ పర్యటన, విమానాశ్రయ ప్రారంభోత్సవ సభ ఏర్పాట్లపై విజయనగరంలో ఉన్నతస్థాయి సమీక్ష జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, బీసీ జనార్దన్ రెడ్డి, కొండపల్లి శ్రీనివాస్, గుమ్మిడి సంధ్యారాణి పాల్గొన్నారు. వారితో పాటు ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి తదితరులు పాల్గొని ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ భారీ సభను విజయవంతం చేయాలని మంత్రులు అధికారులను ఆదేశించారు.

భారీ జనసమీకరణ : ప్రారంభోత్సవ సభకు ఉమ్మడి విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల నుంచి భారీగా జనసమీకరణ చేయాలని మంత్రులు నిర్ణయించారు. ముఖ్యంగా విజయనగరం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి ఎక్కువ మంది ప్రజలను సమీకరించాలని నేతలకు సూచించారు. సభకు వచ్చే వేలాది వాహనాలతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టాలన్నారు. పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమీపంలోని అనువైన ప్రైవేటు స్థలాలను గుర్తించి ఎంపిక చేయాలని పోలీసు, రెవెన్యూ అధికారులను మంత్రులు

# ఇంద్రకీలాద్రిపై ఆధ్యాత్మిక శోభ

# బెజవాడ దుర్గమ్మకు తెలంగాణ బంగారు బోనం

విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఆషాడ మాసం సందర్భంగా హైదరాబాద్ మహాకాళి జాతర వైభవం విజయవాడకు చేరింది. తెలంగాణ నుంచి తరలివచ్చిన వేలాది మంది భక్తులు భక్తిశ్రద్ధలతో బెజవాడ కనకదుర్గమ్మకు 'బంగారు బోనం' సమర్పించారు. గడచిన 17 ఏళ్లుగా వస్తున్న ఈ ఆనవాయితీని హైదరాబాద్ మహంకాళి జాతర ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించింది. భక్తుల కోలాహలంతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.



హైదరాబాద్ నుంచి 2 వేల మంది భక్తులు : బెజవాడ దుర్గమ్మకు తెలంగాణ నుంచి ఏటా ఆషాడ మాసంలో బోనాలు సమర్పించడం ఒక సంప్రదాయంగా వస్తోంది. హైదరాబాద్‌లోని భాగ్యనగర్ మహంకాళి బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల కమిటీ ఆధ్వర్యంలో ఈ వేడుకను ఘనంగా నిర్వహిస్తారు. ఆషాడమాసం తొలి ఆదివారం రోజున దుర్గమ్మకు ఈ బంగారు బోనం తీసుకురావడం గడచిన 17 ఏళ్లుగా ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగానే తెలంగాణ నుంచి సుమారు రెండు వేల మంది భక్తులు ఆదివారం విజయవాడకు చేరుకున్నారు. అత్యంత భక్తిశ్రద్ధలతో వారు దుర్గమ్మకు బంగారు బోనం తీసుకొచ్చారు.

**జమ్మిదొడ్డి నుంచి ప్రారంభమైన ఊరేగింపు**

ఈ బోనాల ఉత్సవం విజయవాడ పాతబస్తీలోని జమ్మిదొడ్డి చెట్టు వద్ద ప్రారంభమైంది. ముందుగా అక్కడ ఉన్న అమ్మవారికి, ఇతర దేవతా మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో దుర్గగుడి అర్చకులు పాల్గొన్నారు. తెలంగాణ నుంచి బంగారు బోనంతో వచ్చిన జోగిని శ్యామలాదేవితో పాటు పలువురు భక్తులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. జమ్మిదొడ్డి వద్ద పూజా కార్యక్రమాలు ముగిసిన అనంతరం బ్రాహ్మణవీధి మీదుగా భారీ ఊరేగింపు ప్రారంభమైంది.

**ఆకట్టుకున్న పోతురాజులు, కోలాటాలు**

బ్రాహ్మణ వీధిలో సాగిన బోనాల ఊరేగింపు నగరవాసులను విశేషంగా ఆకట్టుకుంది. మేళ తాళాలు, డప్పు వాయిద్యాలతో ఆ ప్రాంతం మారుమోగింది. మహిళల కోలాటాలు, వివిధ రకాల నృత్యాలు, కళాకృతులు ఎంతగానో అలరించాయి. ప్రత్యేకించి పోతురాజుల వేషధారణ, బేతాళ నృత్యాలు భక్తులను విశేషంగా ఆకర్షించాయి. డప్పు శబ్దాలకు అనుగుణంగా పోతురాజులు చేసిన నృత్యాలు ఊరేగింపులో ఉత్సాహాన్ని నింపాయి. భక్తులు తీసుకొచ్చిన బంగారు, వెండి బోనాలు, అమ్మవారి విగ్రహాలు స్థానికులను భక్తి పారవశ్యంలో ముంచెత్తాయి.

**ఆలయ మర్యాదలతో స్వాగతం**


ఈ భారీ బోనాల ఊరేగింపు కొండ కింది నుంచి ఇంద్రకీలాద్రిపై ఉన్న ఆలయం వరకు ఘనంగా సాగింది. కొండపైకి చేరుకున్న అనంతరం భక్తులు దుర్గమ్మకు ఆ బంగారు బోనాన్ని భక్తిశ్రద్ధలతో సమర్పించారు. అమ్మవారి దయతో సకాలంలో వర్షాలు బాగా కురవాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. పాడి పంటలతో రెండు రాష్ట్రాల ప్రజలు బాగుండాలని ప్రార్థించారు. కాగా, తెలంగాణ నుంచి వచ్చిన భాగ్యనగర్ మహంకాళి బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల కమిటీ సభ్యులకు దుర్గగుడి అధికారులు స్వాగతం పలికారు. ఆలయ మర్యాదలతో వారికి అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

"తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు. హైదరాబాద్ పాతబస్తీలోని బంగారు మైసమ్మ టెంపుల్ నుంచి ఈ బంగారు పాత్రను తీసుకొచ్చాం. అందులో ఇంద్రకీలాద్రి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో నైవేద్యం సమర్పించుకుంటున్నాం. ఉమ్మడి దేవాలయాల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత 17 సంవత్సరాలుగా ఈ ఆనవాయితీ కొనసాగుతోంది. దుర్గమ్మకు బోనాలు సమర్పించడం మాకు ఎంతో సంతోషంగా ఉంది."– శ్యామలాదేవి, జోగిని

"రెండు రాష్ట్రాల్లో సకాలంలో వర్షాలు పడాలి. పాడిపంటలు మంచిగా వృద్ధి చెందాలి. ఇరు రాష్ట్రాల ప్రజలు ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలి. ఇదే మా ఆకాంక్ష. ఈ ఆషాడమాసంలో ప్రతి ఏటా వస్తున్న ఆనవాయితీగా ఈ బంగారు పాత్రలో అమ్మవారికి నైవేద్యం పెడుతున్నాం. దుర్గమ్మకు ఇలా బోనం సమర్పించడం మాకు ఆత్మసంతృప్తిని ఇస్తోంది."–మధుసూధన్ యాదవ్, ఛైర్మన్, ఉమ్మడి

# బంగాళాఖాతంలో వాయుగుండం

# రేపు తీరం దాటే అవకాశం



వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఇప్పుడు వాయుగుండంగా బలపడింది. ఇది రానున్న 24 గంటల్లో మరింత తీవ్రరూపం దాల్చి, తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారికంగా వెల్లడించింది. దీని ప్రభావంతో తీర ప్రాంతాలపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. రాష్ట్ర యంత్రాంగం అప్రమత్తమై ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టింది.

సముద్రంలో ఏర్పడిన ఈ వాయుగుండం క్రమంగా తీరం వైపు దూసుకువస్తోంది. సోమవారం(రేపు) నాటికి ఇది తీరాన్ని తాకే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ముఖ్యంగా ఒడిశాలోని పారాదీప్, బెంగాల్‌లోని సాగర్ ద్వీపాల మధ్య ఇది తీరం దాటే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు స్పష్టం చేశారు. తీరం దాటే సమయంలో దీని తీవ్రత మరింత ఎక్కువగా ఉండి, భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని భావిస్తున్నారు.

వాయుగుండం తీరం దాటుతున్న సమయంలో వాతావరణంలో పెను మార్పులు చోటుచేసుకుంటాయి. దీని ప్రభావం ఆంధ్రప్రదేశ్‌లోని ఉత్తరాంధ్ర జిల్లాలపై కూడా తీవ్రంగా ఉండనుంది. వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్ర తీరం వెంబడి గంటకు 55 నుంచి 65 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. గాలుల తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల సంస్థ సూచించింది.

వాయుగుండం కారణంగా సముద్రం అలజడిగా మారనుంది. రాకాసి అలలు ఎగిసిపడే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో తీరప్రాంత ప్రజలు జాగ్రత్తగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. సముద్ర తీరానికి సమీపంలో నివసించే వారు అప్రమత్తంగా ఉంటూ, అధికారుల సూచనలు పాటించాలని కోరారు. ఈదురుగాలుల సమయంలో చెట్లు, విద్యుత్ స్తంభాలు, పాత భవనాల కింద ఆశ్రయం పొందవద్దని సూచించారు. సముద్రం అల్లకల్లోలంగా మారనున్న నేపథ్యంలో మత్స్యకారులకు అధికారులు ఆదేశాలు జారీ చేశారు. తీర ప్రాంతాల్లో గాలి, అలల ఉద్ధృతి ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, ఎట్టి పరిస్థితుల్లోనూ మత్స్యకారులు సముద్రంలోకి చేపల వేటకు వెళ్లరాదని విపత్తుల నిర్వహణ సంస్థ స్పష్టం చేసింది. వాతావరణం సాధారణ స్థితికి చేరుకునే వరకు వేటను పూర్తిగా నిలిపివేయాలని హెచ్చరించింది. అవాంఛనీయ ఘటనలు జరగకుండా రెవెన్యూ, పోలీస్, విపత్తు నిర్వహణ శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. మరోవైపు, వర్షాలు కురవక కమ్ముకున్న ఆందోళనల మధ్య అన్నదాతలు దేవుడిని వేడుకుంటున్నారు. కర్నూలు జిల్లా ఆదోనిలో కరవు ఛాయలు తొలగిపోయి, వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో స్థానిక వ్యాపారులు, కమిషన్ ఏజెంట్లు, పారిశ్రామిక సంఘాల ఆధ్వర్యంలో శ్రీ వరుణ యాగాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రస్తుతం నాటిన పంటలు వర్షాభావంతో ఎండిపోకుండా ఉండాలని, రైతాంగం సంతోషంగా జీవించాలని కోరుకుంటూ వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ఈ యాగం కొనసాగింది. ప్రాంత శ్రేయస్సు, సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో కమిషన్ ఏజెంట్లు, ప్రముఖ వ్యాపారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

## నేటి నుంచి ఇంటింటికి తెలుగుదేశం

-మొదటిపేజీ తరువాయి

వైఎస్సార్సీపీని 'గొడ్డలి పార్టీ'గా అభివర్ణించారు. ఆ పార్టీ నేతలు ట్రాప్‌లో ఎవరూ పడొద్దన్నారు. వారితో ఎట్టి పరిస్థితుల్లోనూ వేదికలను పంచుకోవద్దని హితవు పలికారు. కులసంఘాల సమావేశాలు, సంతాప సభల పేరిట జరిగే కార్యక్రమాల్లో ఇటీవల కొందరు నేతలు వైఎస్సార్సీపీ నాయకులతో కలిసి వేదిక పంచుకోవటాన్ని తప్పుబడుతూ అసహనం వ్యక్తం చేశారు. గొడ్డలి పార్టీ ఒక విష వృక్షమని, నిత్యం కులాలు, మతాల అడ్డం పెట్టుకుని సమాజంలో విద్వేషాలు రగిలించడమే ఆ పార్టీ నైజమని మండిపడ్డారు. ఘోర ఓటమి చవిచూసినా ఆ పార్టీ విధానాల్లో మార్పు రాలేదన్నారు. ఇప్పటికీ సమాజంలో చిచ్చు పెట్టేందుకే ప్రయత్నిస్తోందని చంద్రబాబు అన్నారు.

**స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయకేతనం ఎగరాలి**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయకేతనం ఎగరేయడమే ఏకైక లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడి కాకుండా ఇష్టపడి పనిచేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో అన్ని స్థానాలను కైవసం చేసుకునేలా బూత్ కన్వీనర్ల నుంచి అగ్రస్థాయి నేతల వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. తనకు కేవలం తన వెనక నడిచే అనుచరులు అవసరం లేదన్నారు. సమస్యలకు పరిష్కారం చూపగలిగే సమర్థవంతమైన నాయకులు పార్టీకి కావాలని చంద్రబాబు స్పష్టం చేశారు.

నేతల్లో లీడర్ షిప్ క్వాలిటీస్ పెరగాలని, కేవలం డబ్బులు ఉన్నాయనే ధీమాతో ప్రజాభిమానాన్ని పొందలేమనే నిజాన్ని గ్రహించాలన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమన్న ధీమా ఉన్నప్పటికీ ఎక్కడా ఏమరుపాటు పనికిరాదన్నారు. ప్రజలకు నచ్చని పనులను అసలు చేయవద్దని హెచ్చరించారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కచ్చితంగా కొనసాగాల్సిన అవసరం ఎంతైనా ఉందనే విషయాన్ని ప్రతి ఒక్క ఓటరుకు అర్థమయ్యేలా వివరించాలని హితబోధ చేశారు.

**45 రోజుల పాటు 'డోర్ టు డోర్' కార్యక్రమం**

కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రజల్లోకి వెళ్లేందుకు ఇంటింటికీ తెలుగుదేశం కార్యాచరణను అధినేత చంద్రబాబు ప్రకటించారు. రేపటి నుంచి 45 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంటికి వెళ్లేలా 'డోర్ టు డోర్' అవుట్ రీచ్ కార్యక్రమాన్ని చేపట్టాలని దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల సమయంలో ఓట్లు అడగడానికి ఏ విధంగా ప్రతి ఇంటికి వెళ్లామో, ఇప్పుడు అదే ఉత్సాహంతో వెళ్లాలన్నారు. హామీలను ఎలా అమలు చేస్తున్నామో ప్రజలకు వివరించాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు ప్రభుత్వంపై ఏవైనా అనుమానాలు ఉంటే వాటిని ఓపికగా నివృత్తి చేయాలన్నారు. పాలనలోని పారదర్శకతను వారికి అర్థమయ్యేలా చెప్పాలని సూచించారు. గొడ్డలి పార్టీ యువత భవితను ఏ విధంగా నిర్వీర్యం చేసిందో వివరించాలన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం యువత సంక్షేమానికి, వారి ఆలోచనలకు ఇస్తున్న ప్రాధాన్యతను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ వారితో కనెక్ట్ కావడం ద్వారా మాత్రమే విపక్షాల కుట్రలను, తప్పుడు ప్రచారాలను సమర్థవంతంగా తిప్పికొట్టగలమని చంద్రబాబు స్పష్టం చేశారు. గడిచిన ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజలు కూటమికి చారిత్రాత్మకమైన విజయాన్ని అందించారని చంద్రబాబు గుర్తు చేశారు. ఏకంగా 94 శాతం స్ట్రైక్ రేట్‌తో పాటు 57 శాతం ఓట్లు సాధించడం కూటమి విజయ తీరాలకు నిదర్శనమని చంద్రబాబు వెల్లడించారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం చేసిన ఘోర తప్పిదాలు, విచ్చలవిడి విధ్వంసం వల్లే ఆ పార్టీ 151 స్థానాల నుంచి కేవలం 11 సీట్లకు పడిపోయిందని విమర్శించారు.

## ఏపీకి మరో భారీ పెట్టుబడి

-మొదటిపేజీ తరువాయి

ఈ అయస్కాంతాల తయారీకి శ్రీకారం చుట్టింది. అత్యుత్తమ జపాన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఈ పరిశ్రమను ఏర్పాటు చేయనున్నారు. ఈ తయారీకి అవసరమైన కీలకమైన ఖనిజ సంపద మన రాష్ట్రంలోనే పుష్కలంగా అందుబాటులో ఉండటం మరో సానుకూల అంశం.

**కూటమి ప్రభుత్వ కృషితో ఏపీకి క్యూ**

రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కూటమి ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి పెద్దపీట వేస్తోంది. ప్రభుత్వ పారిశ్రామిక అనుకూల విధానాల ఫలితంగా రాష్ట్రంలో ఎలక్ట్రానిక్, సెమీకండక్టర్, పీసీబీ తయారీ పరిశ్రమలు భారీగా ఏర్పాటు అవుతున్నాయి. ఈ పారిశ్రామిక అనుకూల వాతావరణంలో భాగంగానే ఎన్ఏఎన్ గ్రీన్‌మెంట్ సంస్థ ఈ భారీ పెట్టుబడికి ముందుకొచ్చింది. నిజానికి ఈ సంస్థ ఇప్పటికే మేనకూరు పారిశ్రామికవాడ కేంద్రంగా లిథియం అయాన్ బ్యాటరీల తయారీ పరిశ్రమను ఏర్పాటు చేస్తోంది. ఇప్పుడు ఆ ప్రాజెక్టుకు అనుబంధంగానే ఈ నూతన అయస్కాంతాల తయారీ కేంద్రాన్ని కూడా నెలకొల్పాలని నిర్ణయించింది.

**25 ఎకరాల కేటాయింపు**

ఈ భారీ ప్రాజెక్టు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోంది. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (ఏపీఐఐసీ) ద్వారా మేనకూరు పారిశ్రామిక వాడలో 25 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం ఇప్పటికే కేటాయించింది. ఈ ప్రాజెక్టును దశలవారీగా విస్తరించనున్నారు. మొదటి దశలో ఏడాదికి 1,200 టన్నుల అయస్కాంతాలను ఉత్పత్తి చేసే సామర్థ్యంతో ఈ పరిశ్రమను ప్రారంభిస్తారు. భవిష్యత్తులో ఈ ఉత్పాదక సామర్థ్యాన్ని 10 వేల టన్నులకు పెంచే దిశగా యాజమాన్యం ప్రణాళికలు సిద్ధం చేసింది.


**స్థానికులకు ఉపాధి అవకాశాలు**

ఈ ప్రాజెక్టు ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు భారీగా మెరుగుపడనున్నాయి. ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా 500 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. పరోక్షంగా మరికొంత మందికి ఉపాధి దొరకనుంది. పరిశ్రమల ఏర్పాటుతో అనుబంధ రంగాలు సైతం అభివృద్ధి చెందుతాయి. మొత్తానికి తిరుపతి జిల్లా పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందడానికి ఈ ప్రాజెక్టు కీలకంగా మారనుంది.

## ఏపీలో 49కి చేరిన కరోనా యాక్టివ్ కేసులు

-మొదటిపేజీ తరువాయి

విశాఖపట్నం, ఏలూరు, కృష్ణా, తిరుపతి జిల్లాల్లో ఒక్కొక్కటి చొప్పున కొత్త కేసులు వెలుగుచూశాయి. దీంతో ఆయా జిల్లాల యంత్రాంగం వెంటనే అప్రమత్తమైంది.కరోనా అనుమానిత లక్షణాలు ఉన్నవారికి వైద్యశాఖ వెంటనే పరీక్షలు నిర్వహిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 302 మంది అనుమానితులకు కోవిడ్ నిర్ధారణ పరీక్షలు చేశారు. ఇప్పటివరకు వైరస్ బారిన పడి నలుగురు ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం 16 మంది బాధితులు వివిధ ఆసుపత్రుల్లో ఉండి చికిత్స పొందుతున్నారు. మరో 24 మంది బాధితులు హోం ఐసోలేషన్‌లో ఉండి వైద్యుల పర్యవేక్షణలో మందులు వాడుతున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో అత్యధికం : రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 14 జిల్లాల్లో కోవిడ్ కేసులు ఉన్నట్లు వైద్య ఆరోగ్యశాఖ గుర్తించింది. వీటిలో అత్యధికంగా తూర్పుగోదావరి జిల్లాలో 11 కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాతి స్థానాల్లో గుంటూరులో 9, వైఎస్సార్ కడపలో 8, విశాఖపట్నంలో 5, ఎన్టీఆర్ జిల్లాలో 3 కేసులు వెలుగుచూశాయి. ఇక కాకినాడ, ఏలూరు, బాపట్ల, పార్వతీపురం మన్యం జిల్లాల్లో రెండేసి కేసులున్నాయి. అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కృష్ణా, తిరుపతి, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాల్లో ఒక్కొక్కటి చొప్పున కేసులు నమోదయ్యాయి.**సర్వం సిద్ధం చేసిన వైద్యశాఖ**



కరోనా కేసుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ పూర్తి స్థాయిలో అప్రమత్తమైంది. కేసుల గుర్తింపు, పరీక్షల నిర్వహణ వేగవంతం చేసింది. పాజిటివ్ కేసుల పర్యవేక్షణ, ఆసుపత్రుల్లో చికిత్సపై రాష్ట్రవ్యాప్తంగా యంత్రాంగాన్ని అలర్ట్ చేసింది. సెకండరీ హెల్త్, డీఎంఈ పరిధిలోని అన్ని ప్రభుత్వాసుపత్రుల్లోనూ ముందస్తు ఏర్పాట్లు చేశారు. కోవిడ్ బాధితుల కోసం ప్రత్యేక పడకలు, అవసరమైన కిట్లు సిద్ధం చేశారు. అన్ని ఆసుపత్రుల్లో మందులు, వైద్య పరికరాలను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచినట్లు వైద్యాధికారులు వెల్లడించారు.కృష్ణా, తిరుపతి జిల్లాల్లో ఒక్కొక్కటి చొప్పున కొత్త కేసులు వెలుగుచూశాయి. దీంతో ఆయా జిల్లాల యంత్రాంగం వెంటనే అప్రమత్తమైంది.కరోనా అనుమానిత లక్షణాలు ఉన్నవారికి వైద్యశాఖ వెంటనే పరీక్షలు నిర్వహిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 302 మంది అనుమానితులకు కోవిడ్ నిర్ధారణ పరీక్షలు చేశారు. ఇప్పటివరకు వైరస్ బారిన పడి నలుగురు ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం 16 మంది బాధితులు వివిధ ఆసుపత్రుల్లో ఉండి చికిత్స పొందుతున్నారు. మరో 24 మంది బాధితులు హోం ఐసోలేషన్‌లో ఉండి వైద్యుల పర్యవేక్షణలో మందులు వాడుతున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో అత్యధికం : రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 14 జిల్లాల్లో కోవిడ్ కేసులు ఉన్నట్లు వైద్య ఆరోగ్యశాఖ గుర్తించింది. వీటిలో అత్యధికంగా తూర్పుగోదావరి జిల్లాలో 11 కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాతి స్థానాల్లో గుంటూరులో 9, వైఎస్సార్ కడపలో 8, విశాఖపట్నంలో 5, ఎన్టీఆర్ జిల్లాలో 3 కేసులు వెలుగుచూశాయి. ఇక కాకినాడ, ఏలూరు, బాపట్ల, పార్వతీపురం మన్యం జిల్లాల్లో రెండేసి కేసులున్నాయి. అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కృష్ణా, తిరుపతి, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాల్లో ఒక్కొక్కటి చొప్పున కేసులు నమోదయ్యాయి.**సర్వం సిద్ధం చేసిన వైద్యశాఖ** కరోనా కేసుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ పూర్తి స్థాయిలో అప్రమత్తమైంది. కేసుల గుర్తింపు, పరీక్షల నిర్వహణ వేగవంతం చేసింది. పాజిటివ్ కేసుల పర్యవేక్షణ, ఆసుపత్రుల్లో చికిత్సపై రాష్ట్రవ్యాప్తంగా యంత్రాంగాన్ని అలర్ట్ చేసింది. సెకండరీ హెల్త్, డీఎంఈ పరిధిలోని అన్ని ప్రభుత్వాసుపత్రుల్లోనూ ముందస్తు ఏర్పాట్లు చేశారు. కోవిడ్ బాధితుల కోసం ప్రత్యేక పడకలు, అవసరమైన కిట్లు సిద్ధం చేశారు. అన్ని ఆసుపత్రుల్లో మందులు, వైద్య పరికరాలను పూర్తిస్థాయిలో

# మత్తు పదార్థాలు విద్యా సంస్థలకు అందుబాటులో ఉంటే కఠిన చర్యలు

**- మత్తు పదార్థాల వ్యతిరేక పోస్టర్లను విడుదల చేసిన పట్టణ సీఐ శ్రీరామ్,**

**- విద్యార్థుల భారీ ర్యాలీని విజయవంతం చేయండి:**



పులివెందుల కదిలించే వార్త జులై 26

యువతను మాదక ద్రవ్యాల బారిన పడకుండా కాపాడడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పులివెందుల పట్టణ సీఐ శ్రీరామ్ పేర్కొన్నారు. విద్యా సంస్థల పరిసరాల్లో గంజాయి, మత్తు మాత్రలు లేదా ఇతర మాదక ద్రవ్యాల విక్రయాలు, సరఫరాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే సంబంధిత వ్యక్తులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పులివెందుల పట్టణ పోలీస్ స్టేషన్‌లో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సభ్యులు నరేంద్ర గుప్తా, కృష్ణారెడ్డి, అమర్‌నాథ్ రెడ్డి, మల్లేష్, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి మహేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా సీఐ శ్రీరామ్‌ను కలిసి మాదక ద్రవ్యాల నిర్మూలనపై చర్చించారు. అనంతరం మత్తు పదార్థాల వ్యతిరేకంగా రూపొందించిన అవగాహన పోస్టర్లను సీఐ శ్రీరామ్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐ శ్రీరామ్ మాట్లాడుతూ, నేటి సమాజంలో మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తుకు పెను ముప్పుగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల అలవాటు కారణంగా విద్యార్థులు చదువులకు దూరమవడమే కాకుండా నేరాల వైపు మళ్లే ప్రమాదం ఉందన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాసంస్థల యాజమాన్యాలు, ప్రజాప్రతినిధులు మరియు స్వచ్ఛంద సంస్థలు కలిసి యువతలో చైతన్యం కల్పించాలని సూచించారు. విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలను సాధించాలంటే మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, క్రీడలు, విద్య, సృజనాత్మక కార్యక్రమాలు మరియు సామాజిక సేవలపై దృష్టి సారించాలని సూచించారు. మాదక ద్రవ్యాల విక్రయాలు లేదా వినియోగంపై ఎవరైనా సమాచారం అందిస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచి వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం సేవాసమితి తరఫున విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో మంగళవారం లయోలా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులతో కలిసి భారీ మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. యువత, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సభ్యులు మాట్లాడుతూ, విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యత, ఆరోగ్యకరమైన జీవన విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించడం అవసరమని పేర్కొన్నారు. మత్తు రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు, ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు. "మత్తుకు దూరంగా ఉంటేనే యువతకు ఉజ్వల భవిష్యత్తు -- మత్తు రహిత సమాజమే మన లక్ష్యం" అని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో స్నేహిత అమృత హస్తం సేవాసమితి సభ్యులు సురేష్, రాజు, నరేష్, చాంద్ బాషా, నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మంగారిమఠంలో వైభవంగా ముగిసిన ఏకాహ భజన

**- శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాముల చేతుల మీదుగా తీర్థప్రసాదాల పంపిణీ**







బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త జూలై 26

జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠం ప్రాంగణంలో తొలి ఏకాదశి సందర్భంగా నిర్వహించిన ఏకాహ భజన కార్యక్రమం ఆదివారం ఉదయం భక్తిశ్రద్ధల మధ్య ముగిసింది. శనివారం ఉదయం ప్రారంభమైన ఈ భజనకు మఠాధిపతి శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాములవారు సంప్రదాయబద్ధంగా ముగింపు పలికారు. ఈ సందర్భంగా ఏకాహ భజనలో పాల్గొన్న వివిధ భజన మండళ్ల సభ్యులకు, భక్తులకు స్వాములవారు స్వయంగా నైవేద్యం, తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. అనంతరం భక్తులందరికీ అల్పాహార విందు ఏర్పాటు చేశారు. అనంతరం శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాములవారు మాట్లాడుతూ... భజనలో పాల్గొన్న భజన మండళ్ల సభ్యులు, భక్తులందరిపై శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామివారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. సమాజంలో భక్తి, ఆధ్యాత్మిక చింతన పెంపొందేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.

# మానవత సేవల విస్తరణకు కార్యాచరణ

**- కొత్త భవనం నిర్మాణానికి దాతలు ముందుకు రావాలి**

**- చైర్మన్ బండ్రెడ్డి చక్రపాణి రెడ్డి**



వేంపల్లె(కదిలించే వార్త)జులై 26: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రజలకు అందిస్తున్న సేవలను మరింత విస్తృతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు సంస్థ మండల శాఖ చైర్మన్ బండ్రెడ్డి చక్రపాణి రెడ్డి తెలిపారు. ఆదివారం వేంపల్లెలోని శ్రీచైతన్య ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన మానవత మాసాంతర సమావేశంలో సంస్థ భవిష్యత్ కార్యాచరణపై సభ్యులు విస్తృతంగా చర్చించారు. సంస్థ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను గ్రామీణ ప్రాంతాలకు మరింత చేరువ చేయడంతో పాటు, మానవతకు శాశ్వత కార్యాలయ భవనం నిర్మాణం కోసం దాతలను సమీకరించే అంశంపై చర్చించారు. అలాగే ప్రజలకు అందిస్తున్న బాడీ ఫ్రీజర్ సేవలు, చైతన్య రథం సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సమన్వయ చర్యలపై సమావేశంలో విశ్లేషించారు. సేవాభావంతో ముందుకు వచ్చే దాతలు సంస్థకు సహకరించి ఉత్తమ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని చక్రపాణి రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సహాయ చైర్మన్ రంగారెడ్డి, అధ్యక్షుడు పోలూరు సుభాష్, కార్యదర్శి బి. శివ మహేశ్వర రెడ్డి, కోశాధికారి ధనుంజయ, ఉపాధ్యక్షుడు చైతన్య కుమార్, డా. యోగీశ్వర బాబు, రాజారాం, రంగయ్య, రామ్మోహన్ రెడ్డి, బాబా షరీఫ్, గోవర్ధన్, అరవింద్, యస్దాన్, చలపతి, శ్రావణ్, తేజ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం 'జానెడు--బెత్తెడు' ప్రభుత్వంగా మారింది

**- ఆర్థిక సంక్షోభంలో రాష్ట్రం.. అప్పులతో పాలన సాగుతోంది**

**- డా. నర్రెడ్డి తులసి రెడ్డి**



వేంపల్లె (కదిలించే వార్త)జూలై 26:

ఆంధ్రప్రదేశ్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని, కూటమి ప్రభుత్వం ఆదాయానికి మించి ఖర్చులు చేస్తూ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేస్తోందని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఆరోపించారు. ఆదివారం వేంపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్యోగుల జీతభత్యాలు, పదవీ విరమణ చేసిన ఉద్యోగుల పింఛన్లు, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల కోసం ప్రతి నెలా సుమారు రూ. 25 వేల కోట్లు అవసరమవుతుండగా, ప్రభుత్వానికి వివిధ మార్గాల ద్వారా వస్తున్న నెలవారీ ఆదాయం కేవలం రూ. 13 వేల కోట్లు మాత్రమేనని పేర్కొన్నారు. దీంతో ప్రతి నెలా సుమారు రూ. 12 వేల కోట్ల లోటు ఏర్పడుతోందని, ఆ లోటును భర్తీ చేసేందుకు ప్రభుత్వం భారీగా అప్పులు చేస్తోందని విమర్శించారు. 2026--27 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ అంచనాల ప్రకారం రూ. 75,868 కోట్లు అప్పు చేయాల్సి ఉండగా, తొలి త్రైమాసికంలోనే రూ. 33,623 కోట్లు (44.30 శాతం) అప్పు చేయడం రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి అద్దం పడుతోందని అన్నారు. మొదటి త్రైమాసికంలో రూ. 58,500 కోట్లు ఆదాయం వస్తుందని ప్రభుత్వం అంచనా వేయగా, వాస్తవంగా రూ. 39,500 కోట్లు మాత్రమే వచ్చాయని, దాదాపు రూ. 19 వేల కోట్ల మేర ఆదాయం తగ్గిపోయిందని పేర్కొన్నారు. కేంద్ర పన్నుల్లో రాష్ట్రానికి రావాల్సిన వాటా, కేంద్ర గ్రాంట్లు కూడా అంచనాలకు చాలా తక్కువగా వచ్చాయని చెప్పారు. రాష్ట్ర సొంత ఆదాయ వనరులైన జీఎస్టీ, అమ్మకపు పన్ను, ఎక్సైజ్ డ్యూటీ, స్టాంపులు-రిజిస్ట్రేషన్ల ద్వారా కూడా బడ్జెట్ అంచనాల కంటే తక్కువ ఆదాయం నమోదైందని ఆయన వివరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం దుబారా ఖర్చులను నియంత్రించి, ఆర్థిక క్రమశిక్షణ పాటించి, రాష్ట్రాన్ని మరింత అప్పుల భారంలోకి నెట్టకుండా చర్యలు తీసుకోవాలని డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి సూచించారు. ఈ మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ఉపాధ్యక్షుడు కదిరి ప్రసాద్ గౌడ్, ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు మల్లెం విజయభాస్కర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సుభిక్షం కోసం గండి క్షేత్రంలో వరుణ జపం

**- వీరాంజనేయ స్వామి సన్నిధిలో ప్రత్యేక వేదక్రతువులు.. సమృద్ధిగా వర్షాలు కురవాలని ప్రార్థనలు**





గండి క్షేత్రం (కదిలించే వార్త), జూలై 26:

రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షిస్తూ వైఎస్సార్ కడప జిల్లా మారాళ్లమడక గ్రామంలోని ప్రసిద్ధ శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ఆదివారం ప్రత్యేక వరుణ జపం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు పాపాఘ్ని నది తీరాన ఉదయం 9 గంటలకు పుణ్యాహవచనం, విశ్వక్సేన ఆరాధనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు, వేద పండితులు వేదమంత్రోచ్చారణల మధ్య వరుణ జపాన్ని నిర్వహించి రాష్ట్ర శ్రేయస్సు కోసం ప్రత్యేక పూజలుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, జలాశయాలు నిండాలని, రైతులు ఆనందంగా పంటలు సాగు చేయాలని, పశుపక్ష్యాదులు, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని సంకల్పించి ఈ యాగాన్ని నిర్వహించినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ సి. విశ్వనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కల్లూరు వెంకటస్వామి, ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ముఖ్య అర్చకులు గోపాల ఆచార్యులు, వేద పండితులు రామ్మోహన్ శర్మ, రఘు స్వామితో పాటు ఆలయ సిబ్బంది పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరుణ దేవుని అనుగ్రహంతో రాష్ట్రం సస్యశ్యామలంగా మారి, ప్రతి ఇంట సుఖసంతోషాలు వెల్లివిరియాలని, అన్నదాతల జీవితాల్లో ఆనందం నిండాలని భక్తులు వీరాంజనేయ స్వామిని ప్రార్థించారు.

# విద్యార్థుల విద్య, ఉపాధి, ఆరోగ్య రంగాల్లో వైజీఆర్ ట్రస్ట్ సేవలు వెలకట్టలేనివి

**- వై జి ఆర్ ట్రస్ట్ సేవలను అభినందించిన శాసనసభ్యులు - ద్వారకనాథ్ రెడ్డి**



సింహాద్రిపురం కదిలించే వార్త జూలై 26 పులివెందుల నియోజవర్గంలో వై జి ఆర్ ట్రస్టు చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని తంబళ్లపల్లె నియోజకవర్గ శాసనసభ్యులు ద్వారకనాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బెంగళూరు: లో జరిగిన కార్యక్రమంలో నంద్యాలం పల్లెకు చెందిన వైజీఆర్ ట్రస్ట్ చైర్మన్ ఎర్ర నాగు శ్రీధర్ రెడ్డి, అభినందించారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు, ముఖ్యంగా సింహాద్రిపురం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు విద్య, ఉపాధి, ఆరోగ్య రంగాల్లో వైజీఆర్ ట్రస్ట్ అందిస్తున్న సేవలపై చర్చించారు.. ట్రస్ట్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను ఎమ్మెల్యే ద్వారకా నాథ్ రెడ్డి ప్రశంసించారు. పేదలకు మరింత సహాయం అందించే దిశగా కృషిని కొనసాగించాలని శ్రీధర్ రెడ్డిని సూచించారు.. సమాజ సేవలో వైజీఆర్ ట్రస్ట్ చేస్తున్న కృషి అభినందనీయమని, భవిష్యత్తులో అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. చైర్మన్ శ్రీధర్ రెడ్డి సంతోషం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యే ప్రోత్సాహం తమ ట్రస్ట్ కార్యక్రమాలకు మరింత ఊతమిస్తుందని పేర్కొన్నారు.

# శ్రావణ శోభకు సిద్ధమైన గండి క్షేత్రం

**- 28న బహిరంగ వేలం పాటలు -- అదే రోజు హుండీల లెక్కింపు**




గండి (కదిలించే వార్త), జూలై 26:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గండి శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానం శ్రావణమాస మహోత్సవాలకు సర్వాంగ సుందరంగా సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో ఈ నెల 28వ తేదీ (మంగళవారం) ఉదయం 10 గంటలకు దేవస్థానంలో పలు సేవలు, నిర్వహణ హక్కులకు సంబంధించి బహిరంగ వేలం పాటలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. ఆగస్టు 13 నుంచి సెప్టెంబర్ 10 వరకు నిర్వహించనున్న శ్రావణమాస మహోత్సవాల్లో స్వామివారికి ప్రత్యేక పుష్పాలంకరణ సేవలను నిర్వహించే హక్కులతో పాటు, భక్తుల సెల్‌ఫోన్లు, లగేజీ భద్రపరిచే లాకర్ల నిర్వహణ, ఖాళీ నెయ్యి డబ్బాల విక్రయం, 'వాయుపుత్ర' షాపు గదుల కౌలు, దేవస్థాన భూముల కౌలు హక్కులను బహిరంగ వేలం ద్వారా కేటాయించనున్నారు.

## హుండీల లెక్కింపునకు భక్తులకు అవకాశం

వేలం పాటల అనంతరం అదే రోజు స్వామివారి హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొనదలచిన భక్తులు స్వచ్ఛందంగా హాజరుకావచ్చని దేవస్థాన అధికారులు తెలిపారు. దేవదాయ శాఖ పర్యవేక్షణ అధికారి, ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ పోలీసు అధికారులు, చక్రాయపేట ఏపీజీబీ బ్యాంకు ప్రతినిధుల సమక్షంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య హుండీల లెక్కింపు, వేలం ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించనున్నట్లు దేవస్థానం చైర్మన్ కల్లూరు వెంకటస్వామి, పాలకమండలి సభ్యులు, సహాయ కమిషనర్ (ఈఓ) విశ్వనాథ్ సంయుక్తంగా తెలిపారు. శ్రావణమాస మహోత్సవాల సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున దేవస్థానం అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తోందని అధికారులు వెల్లడించారు.

# రామాయణ నీతి- నేటి విద్యార్థికి జీవిత పాఠం

**- జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా విలువల విద్యకు కొత్త దిశ..**

**- వెంకయ్యనాయుడు చేతుల మీదుగా పుస్తకాల ఆవిష్కరణ**

పులివెందుల రూరల్ కదిలించే వార్త జులై 26 నేటి విద్యా వ్యవస్థలో మార్కుల కోసం పరుగు పెరుగుతుండగా, పిల్లల్లో నైతిక విలువలు, భారతీయ సంస్కృతి, జీవన నైపుణ్యాలను పెంపొందించే బోధన అవసరం మరింత పెరిగింది. ఈ నేపథ్యంలో జాతీయ విద్యా విధానం (ఎన్ ఈ పి–2020), భారతీయ జ్ఞాన సంప్రదాయం లక్ష్యాలకు అనుగుణంగా రూపొందించిన విలువల విద్యా పుస్తకాల శ్రేణి విద్యారంగంలో కొత్త ఆశలను రేకెత్తిస్తోంది.భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు తన నివాసంలో 1 నుంచి 6వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ పుస్తకాలను ఆవిష్కరించి విద్యార్థి లోకానికి అంకితం చేశారు. ఏకాగ్ర అకాడమీ, రామనారాయణం వాల్మీకి రీసెర్చ్ సెంటర్ సంయుక్తంగా రూపొందించిన ఈ పుస్తకాలు వాల్మీకి రామాయణంలోని నైతిక విలువలను ఆధునిక తరగతి గది బోధనకు అనుసంధానం చేయడం విశేషం.కార్పొరేట్ రంగంలో ఉన్నత ఉద్యోగాలను వదులుకుని గత 14 ఏళ్లుగా భారతీయ ఇతిహాసాలపై నిరంతర పరిశోధన చేస్తూ పిల్లలకు విలువలతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో కృషి చేసిన బిట్స్ పిలానీ పూర్వ విద్యార్థులు ఆర్. శ్రీరామ చక్రధర్, ఎ. శారదా దీప్తి, కె. జాహ్నవి రెడ్డిల సేవలను ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు ప్రత్యేకంగా అభినందించారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పల్లె శివ మునెమ్మ కుమార్తె అయిన జాహ్నవి రెడ్డి కృషిని కూడా ఆయన ప్రశంసించారు.ఈ పుస్తకాలు తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాల్లో సులభమైన భాషలో రూపొందించబడ్డాయి. త్వరలోనే విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లోని 60కిపైగా పాఠశాలల్లో ప్రవేశపెట్టి, ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి రోజువారీ బోధనలో భాగం చేయనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.వాల్మీకి రామాయణ శ్లోకాల ఆధారంగా పరిశోధనాత్మకంగా రూపొందించిన చిత్రాలు, కథలు మాత్రమే కాకుండా వాటి ద్వారా



నేర్చుకున్న విలువలను విద్యార్థులు తమ దైనందిన జీవితంలో ఆచరించేలా రూపొందించిన “వాల్యూ–టు–యాక్షన్” విధానం ఈ పుస్తకాల ప్రత్యేకతగా నిలుస్తోంది. అలాగే జాతీయ పాఠ్య ప్రణాళిక ( ఎన్ సి ఎఫ్)లోని పంచపడి నమూనాకు అనుగుణంగా ఉపాధ్యాయులకు ఉపయోగపడే పాఠ్య ప్రణాళికలను కూడా పొందుపరిచారు.ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ, మాతృభాష, భారతీయ సంస్కృతి, కుటుంబ విలువలు, ధర్మబద్ధమైన జీవన విధానాన్ని చిన్నప్పటి నుంచే పిల్లల్లో పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పుస్తకాలు దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది విద్యార్థులకు చేరి, భావితరాలకు మంచి పౌరసత్వం, బాధ్యతాయుతమైన జీవన విధానాన్ని అలవర్చే మార్గదర్శకాలుగా నిలవాలని ఆకాంక్షించారు. సాంకేతిక పరిజ్ఞానం ఎంత వేగంగా అభివృద్ధి చెందినా, విలువలతో కూడిన విద్యే సమాజాన్ని నిలబెడుతుంది. ఆ విలువలను రామాయణం వంటి మహా ఇతిహాసాల ద్వారా చిన్నారులకు చేరవేయాలనే ఈ ప్రయత్నం విద్యారంగంలో ఒక స్ఫూర్తిదాయకమైన ముందడుగుగా నిలుస్తుందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

# విద్యార్థుల పోరాట ఫలితమే కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా :

**- పులివెందుల నియోజకవర్గం తపస్య జూనియర్ కాలేజీలో సంబరాలు**

పులివెందుల కదిలించే వార్త జూలై 26

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల ఐక్య పోరాటానికి దక్కిన విజయమని ఏ ఐ ఎస్ పి కడప జిల్లా అధ్యక్షులు సి. దినేష్ అన్నారు. ఆదివారం పులివెందుల నియోజకవర్గంలోని తపస్య జూనియర్ కాలేజీలో ఏ ఐ ఎస్ పి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, విద్యార్థులకు చాక్లెట్లు పంచి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏ ఐ ఎస్ పి కడప జిల్లా అధ్యక్షులు సి. దినేష్ మాట్లాడుతూధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల ఐక్యత, పట్టుదల, నిరంతర ప్రజాస్వామ్య పోరాటానికి దక్కిన విజయమని అన్నారు. గత రెండు నెలలుగా దేశవ్యాప్తంగా విద్యార్థులు చేసిన ఉద్యమాలు కేంద్ర ప్రభుత్వాన్ని స్పందించేలా చేశాయని పేర్కొన్నారు. సంఘటిత విద్యార్థి శక్తి ముందు ఏ ప్రభుత్వం అయినా తలవంచక తప్పదని ఈ పోరాటం మరోసారి నిరూపించిందన్నారుఇది కేవలం ఒక మంత్రి రాజీనామాతో ముగిసే అంశం కాదని, దేశ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. పరీక్షల నిర్వహణలో పదేపదే విఫలమవుతున్న లినేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ను వెంటనే రద్దు చేయాలని, విద్యార్థి వ్యతిరేక లిలిజాతీయ విద్యా విధానం ఎన్ (ఈ పి –2020)లిను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.నీట్ తదితర పరీక్షలలో జరిగిన అక్రమాల వల్ల నష్టపోయిన విద్యార్థులకు పూర్తి న్యాయం చేయాలని, బాధిత కుటుంబాలకు తగిన నష్టపరిహారం అందించాలని కోరారు. దేశంలోని ప్రతి విద్యార్థికి సమానమైన, నాణ్యమైన, అందుబాటు విద్య అందే వరకు ఏ ఐ ఎస్ పి ఆధ్వర్యంలో ఉద్యమాలు కొనసాగుతాయని స్పష్టం





చేశారు.దేశవ్యాప్తంగా ఈ ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థి, యువజన, ప్రజాస్వామ్య శక్తులందరికీ అభినందనలు తెలియజేస్తూ, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం రాబోయే రోజుల్లో మరింత ఉధృతంగా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.విద్యార్థుల హక్కుల కోసం మా పోరాటం ఆగదు... సమాన విద్య సాధించే వరకు ఉద్యమం కొనసాగుతుంది.”ఈ కార్యక్రమంలో ఏఐ ఎస్ పి పులివెందుల నియోజకవర్గ నాయకులు, తపస్య జూనియర్ కాలేజీ విద్యార్థులు, కార్యకర్తలు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైకాపా అభిమానుల ఆధ్వర్యంలో వరప్రసాద్ జన్మదిన వేడుకలు



పులివెందుల కదిలించే వార్త జులై 26 రాష్ట్ర వైకాపా బీసీ అధ్యక్షుడు వరప్రసాద్ జన్మదిన వేడుకలు ఆదివారం అభిమాన నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా స్థానిక వైయస్ మనోహర్ రెడ్డి ఇంటి ఆవరణ నందు వరప్రసాద్ జన్మదినాన్ని పురస్కరించుకొని వైకాపా నాయకులు మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కోడి రమణ, పట్టణ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, మైనార్టీ నేత ఓ రసూల్, పద్మనాభ రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వరప్రసాద్ ని దృశ్యాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ వరప్రసాద్ పులివెందుల పుర ప్రజలకు విశేష సేవలతో గుర్తింపు తెచ్చుకున్నారని



రానున్న కాలంలో ప్రజాసేవ చేసేందుకు వరప్రసాద్ కి మరింత ఆయుష్షును అందించాలని మనసారా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి వరప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు జస్వంత్ రెడ్డి, భరత్, రాయుడు మరియు ఇతర వైకాపా నేతలు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను కోల్పోయిన నిరుపేద విద్యార్థికి మానవత ఆర్థిక సాయం “



పులివెందుల కదిలించే వార్త జులై 26

పులివెందుల స్థానిక గీతా మందిరములో ఆదివారం చెవ్వా కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మానవత స్వచ్ఛంద సంస్థ నెలవారి సమావేశంలో తల్లిదండ్రులను కోల్పోయిన నిరుపేద 9వ తరగతి విద్యార్థి వి చైతన్య కుమార్ రెడ్డికి ముఖ్య అతిథుల ద్వారా 7500 రూపాయల ఆర్థిక సాయం అందించడం అయినది. మానవత సేవలకు ఆకర్షితుడై మానవత శాశ్వత సభ్యత్వం 25000 -00 రూపాయలు చెల్లించి సభ్యత్వం పొందిన జయరామిరెడ్డి సాఫ్ట్వేర్ ఇంజనీరు ని



మానవత కార్యవర్గ సభ్యులు సన్మానించడం జరిగింది. సన్మాన గ్రహీత మాట్లాడుతూ సంస్థ సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటాననిచెప్పారు .ముఖ్య అతిథులుగా హాజరైన ఆంధ్రప్రదేశ్ ప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ ఆర్ సందీప్ కుమార్ రెడ్డి, ఎం సాంబశివారెడ్డి, ఏవి గోపాల్ రెడ్డి, ఎం కిరణ్ కుమార్ రెడ్డి, ఎం రామసుబ్బారెడ్డి సంస్థ అభివృద్ధికి కృషి చేస్తామని వారి ప్రసంగములో చెప్పారు.మానవత చైర్మన్ దేవి రెడ్డి కొండారెడ్డి, సెక్రటరీ బి గురు ప్రసాద్, ఈసీ ఎడ్యుకేషన్ బి సుధాకర్ రెడ్డి పాఠశాలలను సందర్శించి విద్యార్థు లలో మానవతా విలువలు మరియు నైతిక విలువలను పెంపొందింప చేసేటందుకు కృషి చేస్తామని చెప్పారు .సమావేశమునకు హాజరైన సభ్యులకు ఏవి గోపాల్ రెడ్డి రిటైర్డ్ లెక్చరర్ అల్పాహారమును ఏర్పాటు చేశారు. జాతీయ గీతాలాపనతో సమావేశము ముగిసినది.

# శిల్పరామంలో ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు

పులివెందుల రూరల్ కదిలించే వార్త జూలై 26 పులివెందుల శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం భవాని కృష్ణ, భవాని కృష్ణ క్లాసికల్ డాన్స్ అకాడమీ పులివెందుల వారిచే సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహించబడతాయి. భవాని కృష్ణ పులివెందుల వారి విద్యార్థులుచే నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే ప్రాంగణమంతా సందడిగ మారింది. అలాగే ప్రదర్శించు అంశాలు, మహాగణపతి , నెమలికి నేర్పిన, శివతాండవం, కొండలలో నెలకొన్న, పలుకే బంగారమాయని, వెయ్యి నామాలవాడ, అయిగిరి నందిని, నమామి నమామి,మొదలగు పాటలకు చిన్నారులు నృత్యం చేసి ఆకట్టుకున్నారు, ప్రేక్షకులు




చిన్నారులను కరతాల ధ్వనులతో ప్రోత్సహించి అభినం దించారు, ఈ కార్యక్రమం ఏర్పాట్లను శిల్పారామం సాంస్కృతిక పరిపాలన అధికారి టి. విశ్వనాథ్ రెడ్డి మరియు పరిపాలన అధికారి బి. సుధాకర్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బి సుబ్బారావు మరియు ఎం ఇస్మాయిల్, సౌండ్ సిస్టం ఆపరేటర్ కిషోర్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




# ఘనంగా మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ జన్మదిన వేడుకలు



పులివెందుల కదిలించే వార్త జూలై 26

మన ప్రియతమ నాయకులు , ప్రజానేత, సేవాతత్పరులు, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి , నాకు అత్యంత ఆత్మీయులు పులివెందుల మున్సిపల్ మాజీ చైర్మన్ వల్లెపువరప్రసాద్ 58 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకల దేవతల ఆశీస్సులతో వరప్రసాద్ఆయురారోగ్యాలతో, ఆదేవుని ఆశీస్సులతో, మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ... హార్ధిక జన్మదిన శుభాకాంక్షలు.తెలియజేస్తూ. బళ్ళారి జిల్లా కేంద్రం లో స్థానిక వరప్రసాద్ ఆత్మీయులు, శ్రేయోభిలాషులు,అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బళ్లారి వడ్డెర సంఘం నాయకులు జెరిపేటి రామచంద్రయ్య మరియు లిప్రశాంత్, రాజా లిమరియు లక్ష్మణ్ , గంగిరెడ్డి , పురుషోత్తం, శివ, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ స్టేషన్ ఎదుట నిలిచిన లారీతో రోడ్డు పనులకు ఆటంకం

**- అధికారులు వెంటనే స్పందించి లారీని తొలగించాలని ప్రజల విజ్ఞప్తి**



వేంపల్లె (కదిలించే వార్త) జూలై 26: వేంపల్లె మేజర్ పంచాయతీ పరిధిలో ప్రధాన రహదారి అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. అయితే పోలీస్ స్టేషన్ ఎదుట రోడ్డుపై ఓ లారీ నిలిపివేయడంతో రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్న సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు పనులకు అడ్డంకిగా ఉన్న లారీని తొలగించాల్సిన అవసరం ఉన్నప్పటికీ సంబంధిత ఆర్డబీ శాఖ ఏఈతో పాటు పోలీస్ శాఖ అధికారులు కూడా ఇప్పటి వరకు స్పందించలేదని ఆరోపిస్తున్నారు. దీంతో అభివృద్ధి పనులు ఆలస్యమవుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు.ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించాలంటే సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి రోడ్డుపై నిలిపివున్న లారీని తొలగించి పనులు నిరంతరాయంగా కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని మాజీ వార్డు సభ్యుడు అంజితో పాటు స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## వైఎస్ షర్మిలమ్మ త్వరగా కోలుకోవాలి. తులసి రెడ్డి.



వేంపల్లె (కదిలించే వార్త)జులై 26:

శస్త్ర చికిత్స చేయించుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలమ్మ త్వరగా కోలుకోవాలని రాజ్యసభ మాజీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఆకాంక్షించారు. ఆదివారం తులసి రెడ్డి వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ షర్మిలమ్మ సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా ప్రజా జీవితం లోకి రావాలని ఆకాంక్షించారు..

# 22-ఏ నిషేధిత ఆస్తుల జాబితాలో పారదర్శకతతో ప్రజలకు న్యాయం చేయాలి.

**అక్రమంగా రిజిస్ట్రేషన్లు నిలిపివేయకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.**

**-- కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి**




కడప, జూలై 26 కదిలించే వార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.ఎం.ఎస్. నెం.444, రెవెన్యూ (రిజిస్ట్రేషన్––×) శాఖ, తేదీ 22-07-2026 ద్వారా సెక్షన్ 22-ఏ నిషేధిత ఆస్తుల జాబితాను కేంద్రీకృత విధానంలో నిర్వహించే నిర్ణయాన్ని ప్రజలకు ఇబ్బందులు లేకుండా, పూర్తి పారదర్శకతతో అమలు చేయాలని వైఎస్ఆర్ కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి ఎన్.డి. విజయ జ్యోతి ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ భూములు, దేవాదాయ, వక్ఫ్, అటవీ, ఇతర ప్రభుత్వ సంస్థలకు చెందిన ఆస్తులను రక్షించడం ప్రభుత్వ బాధ్యతేనని, అయితే అదే సమయంలో సామాన్య ప్రజలు, రైతులు, చిన్న స్థలాల యజమానులు తమ చట్టబద్ధమైన ఆస్తుల రిజిస్ట్రేషన్ విషయంలో ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కేంద్రీకృత డేటాబేస్, వెబ్ల్యాండ్ అనుసంధానం వంటి చర్యలు స్వాగతిం చదగ్గవేనని, అయితే అమలులో ప్రజల హక్కులకు భంగం కలగకుండా కచ్చితమైన విధానాలు పాటించాలని ఆమె సూచించారు.ఈ సందర్భంగా ప్రభుత్వం వెంటనే అమలు చేయాల్సిన అంశాలను ఎన్.డి. విజయ జ్యోతి వివరించారు.ప్రభుత్వ ఆస్తులను కాపాడటం ఎంత ముఖ్యమో, నిజమైన ఆస్తి యజమానుల హక్కులను రక్షించడం కూడా అంతే ముఖ్యమైన బాధ్యత. పారదర్శకత, బాధ్యతాయుతమైన పరిపాలన ద్వారానే ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం పెరుగుతుంద ని శ్రీమతి ఎన్.డి. విజయ జ్యోతి పేర్కొన్నారు.ప్రజలకు న్యాయం జరిగేలా 22-ఏ నిషేధిత ఆస్తుల జాబితా అమలులో పారదర్శకత, బాధ్యత, వేగవంతమైన పరిష్కార వ్యవస్థను ప్రభుత్వం కల్పించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## హైకోర్టు న్యాయవాదిగా అర్హత సాధించిన రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్ మేదర రవికుమార్

### - న్యాయం, నిజాయితీ, ధర్మబద్ధతతో ప్రజలకు సేవ చేస్తా -- మేదర రవికుమార్




వేంపల్లె (కదిలించే వార్త), జూలై 26:
రాష్ట్ర గిరిజన సహకార ఆర్థిక సంస్థ (గిరిజన కార్పొరేషన్) డైరెక్టర్ మేదర రవికుమార్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదిగా విధులు నిర్వహించేందుకు అర్హత సాధించారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బార్ కౌన్సిల్‌లో అడ్వకేట్‌గా తన నమోదును పూర్తి చేసుకుని అధికారికంగా న్యాయవాది పట్టా పొందారు. ఈ సందర్భంగా మేదర రవికుమార్ మాట్లాడుతూ, న్యాయవృత్తిలో న్యాయం, నిజాయితీ, ధర్మబద్ధతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ సేవలందిస్తానని తెలిపారు. న్యాయం కోసం కోర్టులను ఆశ్రయించే ప్రతి ఒక్కరికీ తన వంతు సహాయం అందించేందుకు కృషి చేస్తానన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణ, న్యాయ విలువల పరిరక్షణ తన బాధ్యతగా భావిస్తూ న్యాయవాదిగా సమాజానికి సేవ చేయడం తన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు, కుటుంబ సభ్యులు, మిత్రులు, అభిమానులు మేదర రవికుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన న్యాయవృత్తిలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం టిడిపి 47వ డివిజన్ ఇంచార్జ్ జనార్ధన్ రెడ్డి



కడప జూలై 26 కదిలించే వార్త
ఈనెల 27వ తేదీ నుంచి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తలపెట్టిన ఇంటింటికీ తెలుగుదేశం అనే మహాభృత్రమైన కార్యక్రమాని తలపెట్టారు. ఈ కార్యక్రమాన్ని 47వ డివిజన్ టిడిపి ఇంచార్జ్ కొని రెడ్డి జనార్ధన్ రెడ్డి అక్కయ్య పల్లె డివిజన్లో ఇంటింటికి ప్రచార కార్యక్రమానికి రావడం జరుగుతుందన్నారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్ ఇంటింటికి తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యక్రమం తలపెట్టడం ఎంతో సంతోషకరమైన విషయం అన్నారు. తెలుగుదేశం పార్టీ చేసే కార్యక్రమాలు ప్రజల కోసమే నడిచే అడుగు తెలుగుదేశం కార్యకర్త, త్యాగమే బలం స్నేహమే లక్ష్యం అదే టిడిపి కార్యకర్తల క్షణం, పదవి కోసం కాదు ప్రజాసేవ కోసం పనిచేసే వాడే నిజమైన టిడిపి కార్యకర్త, కార్యకర్త చెమటతోనే పార్టీ విజయం నిర్మితమవుతుందన్నారు. ప్రతి ఇంటికి చేరే ప్రతి హృదయాన్ని గెలుచుకోవడమే టిడిపి కార్యకర్త ధ్యేయం, ప్రజల నమ్మకమే మా బలం అభివృద్ధి మా మార్గం, కష్టాల్లో ప్రజలతో విజయాల్లో పార్టీతో ఎల్లప్పుడూ టిడిపి కార్యకర్త అన్నారు. జెండా గౌరవం కోసం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించేది టిడిపి కార్యకర్త, నాయకుడి బలం కార్యకర్త.. కార్యకర్త బలం టిడిపి పార్టీ అని అన్నారు.

## రాయలసీమ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది: బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూధన్



కడప జూలై 26 కదిలించే వార్త
రాష్ట్ర అభివృద్ధిలో సాగునీటి ప్రాజెక్టులు, ఏరోస్పేస్ రంగాలకు కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూధన్ తెలిపారు. ఆదివారం వైఎస్సార్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టు పనులు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులతో వేగంగా కొనసాగిస్తోందని ఆయన చెప్పారు. పోలవరం ద్వారా రాష్ట్ర రైతులకు శాశ్వత సాగునీటి భరోసా కల్పించడమే కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రాయలసీమ సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని 2024-25 కేంద్ర బడ్జెట్‌లో రూ.3,605 కోట్లను కేటాయించినట్లు తెలిపారు. హంద్రీ-నీవా, వెలుగోడు, గాలేరు-నగరి, తెలుగుగంగ, శ్రీశైలం ప్రాజెక్టుల అభివృద్ధికి కేంద్రం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని వెల్లడించారు. రాయలసీమలో 200 టీఎంసీల నికర జలాల లభ్యతే రెండు పంటలకు కీలకమని పేర్కొన్న ఆయన, ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలనే చిత్తశుద్ధితో ఎన్డీయే ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పారిశ్రామికాభివృద్ధిపైనా కేంద్రం ప్రత్యేక దృష్టి సారించిందని, ఆంధ్రప్రదేశ్‌లో ఏరోస్పేస్, రక్షణ రంగాల అభివృద్ధికి రూ.23,000 కోట్ల ప్రణాళికలు అమలులో ఉన్నాయని తెలిపారు. పుట్టపర్తిని ఏరోస్పేస్ హబ్‌గా అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని చెప్పారు. ఏరోస్పేస్ రంగంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మూడో స్థానానికి చేరుకోవడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమిష్టి కృషికి నిదర్శనమని జల్లి మధుసూధన్ పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, రైతుల సంక్షేమం, పారిశ్రామిక ప్రగతే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## వైఎస్సార్సిపి మహిళా నాయకురాలు తులసమ్మ ను పరామర్శించి, ఆర్థిక సహాయం చేసిన మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సయ్యద్ ఇబ్రహీం మియా



కడప జూలై 26 కదిలించే వార్త కడప నగరంలోని 47వ డివిజన్ నబికోట నివాసం ఉంటున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు తులసమ్మ ఇటీవల మోకాళ్లకు శస్త్రచికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఇబ్రహీం మియా వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆదివారంఈ సందర్భంగా ఇబ్రహీం మాట్లాడుతూ తాను కూడా ఓ సామాన్య కార్యకర్తగా పార్టీలో ఎదిగానని కార్యకర్తల కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలని ఉద్దేశంతో తన వంతుగా ఆర్థిక సాయం చేస్తున్నానని పార్టీకి కార్యకర్తలే వెన్నుముక లాంటి వారిని వారు కష్టాల్లో ఉన్నప్పుడు ప్రతి నాయకుడు ఆదుకుంటే పార్టీకి మేలు జరుగుతుందని పేర్కొన్నారు. తులసమ్మ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, వైద్యుల సూచనలు పాటిస్తూ పూర్తి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. త్వరగా కోలుకుని మునుపటిలాగే ప్రజా సేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు. ఈ పరామర్శ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి యువ నాయకులు ఫజల్ ,అలీ తదితరులు పాల్గొన్నారు.

# వల్లెపు వరప్రసాద్ జన్మదిన అభినందనల వెల్లువ



పులివెందుల కదిలించే వార్త జూలై 26
పులివెందుల పట్టణంలోని శ్రీ శిరిడి సాయి ఫర్నిచర్స్ షోరూం నందు గంగల వీరాంజనేయులు ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వల్లెపు, వరప్రసాద్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించరు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పూలమాలలతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వల్లెపు వరప్రసాద్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, సకల దేవతలు ఆయురారోగ్యాలు, ఆనందం, విజయాలు ఎల్లప్పుడూ కలగాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు కొంగనపల్లి రవిశంకర్, కోళ్ల వెంకటసుబ్బయ్య, పద్మనాభ రెడ్డి, భాస్కర్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, ఆలమూరు పెద్ద వీరయ్య, ఐటీఐ ఆంజనేయులు, కోడిగుడ్ల సంపత్, ప్రతాప్ రెడ్డి, ఫ్లెక్సీ రత్నం, టెంకాయల రాము, ప్రతాప్, వినోద్, తిరుపాలు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొని తమ శుభాకాంక్షలు తెలియజేశారు.

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

- : జులై 27వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహణ

- : సోమవారం ఉదయం 9:00 నుండి పిజిఆర్ఎస్ నిర్వహణ..

- : రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలి

- : జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..



అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, జులై 26 :
– మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలన్నారు.

**జులై 27వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహణ :**

– జులై 27వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9:00 నుండి నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. సోమవారం ఉదయం 9:00 నుండి పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ డేను నిర్వహించడం జరుగుతుందన్నారు. – ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సాప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోమవారం ఉదయం 9:00 నుండి పూర్తి అయ్యే వరకు డివిజన్, మండల మరియు ఎస్.జి.ఎస్.డబ్ల్యూ స్థాయిలలో పి.జి.ఆర్.ఎస్. గ్రీవెన్స్ డేను నిర్వహించాలని ఆర్.డి.ఓలు, తహసీల్దార్లు మరియు పి.డి.ఓలకు సూచించడమైనది.

# ప్రధానమంత్రితో విక్సిత్ వైబ్రంట్ విలేజ్ ప్రోగ్రాం ఇంటరాక్షన్ కార్యక్రమంలో పాల్గొన్న అనంతపురం యువత..



అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, జులై 26 :
– భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, మై భారత్, ఆధ్వర్యంలో జరిగిన విక్సిత్ వైబ్రంట్ విలేజ్ కార్యక్రమంలో పాల్గొన్న యువతతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు ఆన్లైన్ ద్వారా చర్చలో పాల్గొన్నారు. – ఈ కార్యక్రమంలో అనంతపురం కలెక్టర్ ఆఫీస్ నందు ఎన్.ఐ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా తరుపున 20 మంది యువత పాల్గొనడం జరిగింది. – ఈ కార్యక్రమంలో మై భారత్ ప్రోగ్రాం సూపర్ వైజర్ జి.శ్రీనివాసులు, మై భారత్ కో ఆర్డినేటర్ బిసాతి భరత్, అన్సెట్ మేనేజర్ సి.శ్రీనివాసులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీతలు బిసాటి జీవన్ కుమార్, జయమారుతి పాల్గొన్నారు. – ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల నుంచి ఆన్లైన్లో పాల్గొన్న యువతతో ప్రధానమంత్రి ముచ్చటించి, యువత సరిహద్దు గ్రామాలలో వారు పొందిన అనుభూతిని అడిగి తెలుసుకున్నారు. – అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువతకు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అభినందనలు తెలియజేసి మై భారత్ ఆధ్వర్యంలో జరిగే ఇలాంటి కార్యక్రమం లో యువత ఇంకా పెద్ద ఎత్తున పాల్గొనాలి అని పేర్కొన్నారు. ఉత్తరాఖండ్ లో జరిగిన విక్సిత్ వైబ్రంట్ విలేజ్ కార్యక్రమంలో జిల్లా తరుపున ప్రాతినిధ్యం వహించిన మైత్రి అనే అమ్మాయికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసారు. – ఈ కార్యక్రమంలో వాలంటీర్లు బి.అంబరీష్, బి.రాము, సాయి కార్తిక్, మరియు యువతీ యువకులు పాల్గొన్నారు.

# పుట్టపర్తి కలెక్టరేట్‌లో ఘనంగా శ్రీ ప్రగడ కోటయ్య గారి 111వ జయంతి ఉత్సవాలు











పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, జూలై 26; శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో శ్రీ ప్రగడ కోటయ్య గారి 111వ జయంతి ఉత్సవాలను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ కొండయ్య,ఆర్డీఓ సువర్ణ, డిఆర్డిఎ పిడి నరసయ్య, చేనేత సహాయ సంచాలకులు బి. రామకృష్ణ,డిటిఓ నాగరాజు రావు తదిత అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, చేనేత రంగాభివృద్ధికి మరియు నేత కార్మికుల సంక్షేమానికి ప్రగడ కోటయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని డిఆర్ఓ కొనియాడారు. చేనేత రంగంలో విశిష్ట సేవలు అందించిన జాతీయ అవార్డు గ్రహీత శ్రీ నాగరాజుతో పాటు చౌడప్ప,మార్కండేయ,అల్లాబక్ష్, దాసరి శ్రీనివాసులు గార్లను శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, చేనేత సంఘాల ప్రతినిధులు, నేత కళాకారులు పాల్గొని ప్రగడ కోటయ్య ఆశయ సాధనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# కమల్ అమృత్ వాణి-208



వృక్షారోపణకార్యేణ భూమిర్భవతి శోభనా ।
ప్రకృతేర్యః పరిరక్షేత్ స రక్షేత్ స్వభవిష్యతమ్ ॥ తాత్పర్యం.
ఒక మొక్క నాటడం అంటే భవిష్యత్తుకు ఆశను నాటినట్లే.
ప్రకృతి పరిరక్షణ ప్రతి మనిషి బాధ్యత.చెట్లు జీవవాయువును ప్రసాదిస్తాయి.నీరు, గాలి, భూమి మన జీవనాధారాలు.వాటిని సంరక్షించడం మన కర్తవ్యం.
పర్యావరణాన్ని కాపాడితేనే భావితరాలు సుఖంగా జీవిస్తాయి.
భూమిని కాపాడటం అంటే మన భవిష్యత్తును కాపాడటమే.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

## పి.జి.ఆర్.ఎస్ పై క్యూ.ఆర్ కోడ్ ద్వారా స్పందన తెలియజేయండి





అనంతపురం, కలెక్టరేట్, కదిలించే వార్త, జులై 26 – ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)పై ప్రజలు తమ స్పందన తెలియ జేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికను మరింత పారదర్శకత, జవాబుదారీతనం దిశగాను, నిరంతర అభిప్రాయ సేకరణ చేసి పౌరుల సంతృప్తిని మెరుగుపరచడం, వ్యవస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. పి.జి.ఆర్.ఎస్ కేంద్రాలను సందర్శించే పౌరుల నుండి అభిప్రాయాన్ని సేకరించేందుకు జిల్లా, మండల స్థాయి పి.జి.ఆర్.ఎస్ కేంద్రాలలో, వివిధ మాధ్యమాల్లో ప్రజల అభిప్రాయ సేకరణకు క్యూ.ఆర్ కోడ్‌ను ప్రదర్శించాలని నిర్ణయించడం జరిగిందని చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా, మండల స్థాయి పి.జి.ఆర్.ఎస్ కేంద్రాల ప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాలలో క్యూ.ఆర్ కోడ్ ప్రముఖంగా ప్రదర్శించాలని ఆదేశించారు. క్యూ.ఆర్ కోడ్‌ను స్పష్టంగా, కంటికి కనిపించే పరిమాణంలో ముద్రించి, ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పౌరులు పి.జి.ఆర్.ఎస్ సేవలను పొందిన వెంటనే తమ మొబైల్ ఫోన్‌ల ద్వారా క్యూ.ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ అభిప్రాయాన్ని సమర్పించవచ్చని చెప్పారు. ఎక్కువ సంఖ్యలో పౌరులు భాగస్వామ్యం అయ్యే విధంగా నోటీసు బోర్డులు, హెల్ప్ డెస్క్‌లు, ఫిర్యాదుల కౌంటర్లు, తదితర ప్రదేశాల్లో పెట్టాలని సూచించారు. – క్యూ.ఆర్ కోడ్ వలన ప్రజల స్పందన అధికారిక పి.జి.ఆర్.ఎస్ పోర్టల్ https://pgrs.ap.gov.in/Home/QRGrievance Feedback కు చేరుతుందని అన్నారు.– అర్జీల స్థితిగతులు తెలుసుకొనుటకు టోల్ ఫ్రీ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. పి.జి.ఆర్.ఎస్ ను వినియోగించుకోవాలని, తమ అభిప్రాయాలను తెలియజేస్తూ మరింత మెరుగైన సేవలు అందించుటకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.– ప్రతీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోను, మండల కార్యాలయాల్లోనూ నిర్వహించే పి.జి.ఆర్.ఎస్ లో అర్జీలు అందించండి, వాటిపై మీ స్పందన క్యూ.ఆర్ కోడ్ ద్వారా తెలియజేయండి అని కోరారు.

## ప్రధానమంత్రితో శ్రీ సత్య సాయి జిల్లా యువత ఆన్‌లైన్ ఇంటరాక్షన్

**- ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీతో 'విక్సిత్ వైబ్రంట్ విలేజ్'**

**- పాల్గొన్న డిఆర్ఓ కొండయ్య**






పుట్టపర్తి, కదిలించే వార్త కలెక్టరేట్, జూలై 26:
కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ పరిధిలోని 'మై భారత్' ఆధ్వర్యంలో నిర్వహించిన 'వికసిత్ వైబ్రంట్ విలేజ్' కార్యక్రమంలో పాల్గొన్న దేశవ్యాప్త యువతతో భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆన్‌లైన్ ద్వారా శనివారం ప్రత్యేకంగా ముచ్చటించారు. శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాకు చెందిన 30 మంది యువతీ యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సరిహద్దు గ్రామాల్లో యువతకు ఎదురైన అనుభవాలు, అక్కడ నేర్చుకున్న అంశాలు, జీవన విధానం గురించి ప్రధాని అడిగి తెలుసుకున్నారు. యువతలో సేవాభావం, దేశభక్తి పెరగాలని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇటీవల ఉత్తరాఖండ్‌లో జరిగిన 'వికసిత్ వైబ్రంట్ విలేజ్' వర్క్‌షాప్‌లో జిల్లా తరఫున ప్రతిభ చాటిన మైత్రి అనే యువతిని జిల్లా రెవెన్యూ అధికారి (DRO) కొండయ్య ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో మై భారత్ కడప జిల్లా యువ అధికారి దీపక్ జేమ్స్, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి కిషోర్, కలెక్టరేట్ సిబ్బంది మరియు పలువురు యువకులు పాల్గొన్నారు.

## రేపు 27 న రేవెన్యు భవన్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**- అర్జీలను "ఎవవనశీయిుఎ.ఖుజూ.స్త్రశీజ.అఅ" వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చు**

**- అర్జీల పరిష్కార సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు**

**- జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్**



పుట్టపర్తి, కలెక్టరేట్ కదిలించే వార్త,జూలై 26:
శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలో గల రెవెన్యూ భవన్ (ఎస్.ఆర్. శంకరన్ హాల్) లో రేపు జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుంది.ప్రజలు ఈ మార్పును గమనించి సంబంధిత వేదికకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ గారు కోరారు.ఈ నెల 27న సోమవారం ఉదయం శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు తమ దరఖాస్తులను జిల్లా రేవెన్యు భవన్కు వచ్చే అవసరం లేకుండా "ఎవవనశీయిుఎ.ఖుజూ.స్త్రశీజ.అఅ" లో ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చునన్నారు. దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో ప్రస్తుత సమాచారం ఆన్లైన్లో తెలుస్తుందని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ను సంప్రదించి తెలుసుకోవచ్చున్నారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత మండల, డివిజన్, మున్సిపాలిటీలలో అధికారులకు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మండల, డివిజన్ స్థాయిలలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు. రేవెన్యు భవన్లో జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## తప్పిపోయిన మహిళను 24 గంటల్లోనే గుర్తించిన పోలీసులు

**-- 'సిసిటివి 360' ద్వారా ఆచూకీ లభ్యం**

**-- కుటుంబ సభ్యులకు క్షేమంగా అప్పగింత**

**పెద్దపప్పూరు పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS**




అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, జులై 26 :ఇంటి నుంచి వెళ్ళిపోయి కనిపించకుండా పోయిన ఓ మహిళ ఆచూకీని పోలీసులు 'సిసిటివి 360' అప్లికేషన్ సాంకేతికత సహాయంతో కేవలం 24 గంటల్లోనే కనుగొని, కుటుంబ సభ్యులకు క్షేమంగా అప్పగించారు.పెద్దపప్పూరు ఎస్సై చంద్రశేఖర్ రెడ్డి సమాచారం మేరకు... పెద్దపప్పూరు మండలం ముచ్చుకోట గ్రామానికి చెందిన గాలి విజయలక్ష్మి (52) ఈ నెల 24న సాయంత్రం 6:30 గంటల సమయంలో ఇంటి నుంచి ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోయారు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాలు, బంధువుల ఇళ్లల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో 25న సాయంత్రం 5:30 గంటలకు పెద్దపప్పురు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు 'ఉమెన్ మిస్సింగ్' (జతీ. చీశీ 43/2026) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా అందుబాటులోకి తెచ్చిన 'సిసిటివి 360' (జజుఎ 360) అప్లికేషన్ ద్వారా సదరు మహిళ కదిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణలో 25న ఉదయం 8:40 గంటలకు సంచరిస్తున్నట్లు సిసిటివి ఫుటేజీ ద్వారా గుర్తించారు. వెంటనే స్పందించిన పోలీసులు కదిరి వెళ్లి, ఆలయ పరిసర ప్రాంతాల్లో గాలించి ఆమెను సురక్షితంగా స్వాధీనం చేసుకున్నారు. అనంతరం విజయలక్ష్మిని ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించడంతో వారు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పోలోసాఫ్ట్ టెక్నాలజీస్ ఆన్-క్యాంపస్ నియామకాల్లో పీవీకేకే ఐటీ విద్యార్థుల ప్రతిభ



అనంతపురం, విద్య, కదిలించే వార్త, జులై 26 :
అనంతపురంలోని పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో ప్రముఖ సంస్థ లిపోలోసాఫ్ట్ టెక్నాలజీస్ లి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్-క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్లో కళాశాలకు చెందిన లి2026 బీటెక్ పాస్‌అవుట్ విద్యార్థులలో 27 మంది ఉద్యోగాలకు ఎంపికై మరోసారి కళాశాల ప్లేస్మెంట్ ప్రతిభను చాటిచెప్పారు.టెలికాం మరియు జీఐఎస్ డొమైన్ల కోసం నిర్వహించిన ఈ నియామకాల్లో ఎంపికైన విద్యార్థులు జీఐఎస్ ఇంజనీర్, టెలికాం ఇంజనీర్ హోదాల్లో హైదరాబాద్ విధులు నిర్వహించనున్నారు. నియామక ప్రక్రియలో భాగంగా అభ్యర్థుల ఆటోక్యాడ్, జీఐఎస్ టూల్స్ , ఎంఎస్ ఎక్సెల్, డాక్యుమెంటేషన్ అంశాలపై ప్రాథమిక అవగాహనను పరీక్షించారు. అనంతరం అప్లికేషన్ స్క్రీనింగ్ మరియు వ్యక్తిగత ఇంటర్వ్యూలు నిర్వహించి ప్రతిభ ఆధారంగా 27 మంది విద్యార్థులను తుది ఎంపిక చేశారు.ఎంపికైన విద్యార్థులకు వార్షికంగా రూ.3 లక్షల (3 LPA) వేతన ప్యాకేజీ అందించనున్నట్లు సంస్థ సీనియర్ హెచ్‌ఆర్ మేనేజర్ రాజేష్ కుమార్ పి. తెలిపారు.ఈ సందర్భంగా పీవీకేకే ఐటీ చైర్మన్ డా. కిషోర్ పల్లె, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. బండి రమేష్ బాబు, ప్లేస్మెంట్ డీన్ డా. భాను కిరణ్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ వహీదా ఎంపికైన విద్యార్థులను అభినందించారు.విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా అందిస్తున్న ఇండస్ట్రీ ఓరియెంటెడ్ ట్రైనింగ్, టెక్నికల్ స్కిల్ డెవలప్మెంట్, మాక్ ఇంటర్వ్యూలు, కమ్యూనికేషన్ స్కిల్స్ శిక్షణ ఫలితంగానే వరుసగా ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు సాధిస్తున్నారని వారు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ సంస్థలను కళాశాలకు ఆహ్వానించి విద్యార్థులకు అత్యుత్తమ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నిరంతరం కృషి చేస్తోందని కళాశాల యాజమాన్యం పేర్కొంది.

## కూటమి పాలనలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో సీట్లకు డిమాండ్ ఏర్పడింది

**- విద్యా సంస్థల్లో రాజకీయాలు లేకుండా చేసిన నాయకుడు నారా లోకేష్**

**- కురుగుంట కస్తూర్బా కళాశాల నూతన భవనాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**- రూ.1.60కోట్ల నిధులతో జూనియర్ కళాశాల నూతన భవనాల నిర్మాణం**

**- కస్తూరిబా కళాశాలకు 50వేల విరాళం**

**- తల్లికి వందనంపై ప్రతి తల్లి సంతోషం వ్యక్తం చేస్తోందన్న సునీత**






రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, జులై 26 :
కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేరేందుకు విద్యార్థులు పోటీ పడే పరిస్థితి వచ్చిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ పరిధిలోని కురుగుంట గ్రామ సమీపంలో కస్తూరిబా గాంధీ బాలికల జూనియర్ కళాశాల నూతన భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. కళాశాలకు వచ్చిన ఎమ్మెల్యే సునీతకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు.1కోటి 60లక్షల ఏ.డబ్ల్యు.పి నిధులతో నిర్మించిన కళాశాల నూతన భవనాలను ప్రారంభించారు. అనంతరం తరగతి గదులు, టాయిలెట్స్, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ లాబ్ ను పరిశీలించారు. విద్యార్థినులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. కస్తూర్బా పాఠశాలలో అభివృద్ధి పనులకు 50వేల రూపాయలు విరాళం అందించారు. ఆ తర్వాత కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలో 5గురుకుల జూనియర్ కళాశాలల్ని తీసుకొచ్చినట్లు చెప్పారు. అంతేకాకుండా అత్యాధునిక సౌకర్యాలు ఏర్పాటు చేశామని, ఈ కళాశాలల్లో చేరేందుకు విపరీతమైన పోటీ ఉందని అన్నారు. తమ వద్దకు వచ్చి ఫలానా కళాశాల, పాఠశాలలో చేరేందుకు సిఫార్సు చేయమని అడిగే పరిస్థితి వచ్చిందన్నారు. దీనికి ప్రధానమైన కారణం విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ తీసుకొచ్చిన మార్పులు అని అన్నారు. గతంలో పిల్లల చదువుకునే పుస్తకాలు, చివరికి బెల్టుల మీద కూడా జగన్ రెడ్డి బొమ్మ వేసుకున్నాడని విమర్శలు చేశారు. అందుకే అలాంటి వాటికి తావు లేకుండా సర్వేపల్లి రాధాకృష్ణ, డొక్కా సీతమ్మ వంటి గొప్ప వారి పేర్లతో పథకాలు అమలు చేస్తున్నారన్నారు. గతంలో కంటే నాణ్యమైన విద్యా కిట్లు అందజేస్తున్నారన్నారు. విద్యా సంస్థల్లో ఎక్కడా రాజకీయాలకు తావు లేకుండా మంత్రి నారా లోకేష్ చర్యలు తీసుకున్నారన్నారు. తల్లికి వందనం ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ అందుతోందని ఎమ్మెల్యే సునీత అన్నారు. ఈరోజు ఏ విద్యార్థి ఇంట చూసిన సంతోషం కనిపిస్తోందని ఏ తల్లిని అడిగినా ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రూ.1.70కోట్లతో ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలో, రూ.2.50 కోట్లతో కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు వివరించారు. అంతేకాకుండా ప్రతి విద్యా సంస్థలకు సోలార్ ఏర్పాటు చేశారని వేడి నీరు అందుతోందన్నారు. మరోవైపు పాఠశాలల్లో దొడ్డు బియ్యం స్థానంలో నాణ్యమైన సన్న బియ్యం అందిస్తున్నట్లు తెలిపారు. జూనియర్ కళాశాలలో కూడా మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఇన్ని మంచి కార్యక్రమాలు చేసినప్పుడు విద్యార్థులు కూడా క్రమశిక్షణగా చదువుకొని ఉన్నత స్థానానికి వెళ్లాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.



## గొల్లపల్లి రామాంజనేయులుకు పార్టీ జెండా కప్పి నివాళి అర్పించిన ధర్మతేజ..

**- కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి పార్టీ, తాము అండగా ఉంటామని భరోసా**





కళ్యాణదుర్గం నియోజకవర్గం, కదిలించే వార్త, జులై 26 :
అనంతపురం జిల్లా కుందుర్పి మండల కేంద్రానికి చెందిన టీడీపీ నాయకుడు మాజీ గ్రామకమిటీ అధ్యక్షుడు, మాజీ మండల పార్టీ ఉపాధ్యక్షుడుగా సేవలు అందించిన గొల్లపల్లి రామాంజనేయులు అనారోగ్యంతో మృతి చెందారు..విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సూచనలతో మండల, స్థానిక టీడీపీ నాయకులతో కలసి వెళ్లి ఆయన భౌతికకాయానికి పార్టీ జెండా కప్పి, పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ..అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పి తెలుగుదేశం పార్టీ, స్థానికంగా తాము అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది..

## ప్రభుత్వ విప్ ను కలిసిన డి ఎం హెచ్ ఓ



అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, జులై 26 :
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు ఆదివారం కలిశారు. ఇటీవల జిల్లా వైద్యాధికారిగా బాధ్యతలు తీసుకున్న విషయాన్ని ఆయనకు తెలియజేసి పరిచయం చేసుకున్నారు. జిల్లాలో జాతీయ వైద్య ఆరోగ్య కార్యక్రమాలు సక్రమంగా జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కోరారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అమిలినేని





కళ్యాణదుర్గం నియోజకవర్గం, కదిలించే వార్త, జులై 26 :అనంతపురం జిల్లా కేంద్రానికి చెందిన సీపీఎమ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాంభూపాల్ ఆహ్వానం మేరకు వారి కుమారుడు నిఖిల్ వెడ్స్ సాహితిల వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వదువరులను ఆశీర్వదించిన కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు..

# అత్యంత నిజాయితీపరుడైన రాజకీయ నేత ప్రగడ కోటయ్య

- పోతుల లక్ష్మీనరసింహులు,
- ఏపీ పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్

అనంతపురం, కదిలించే వార్త, జులై 26 :

రాజకీయాలలో అత్యంత నిజాయితీపరుడైన నేత, ప్రజాబంధు ప్రగడ కోటయ్య. టంగుటూరి ప్రకాశం పంతులు, దామోదరం సంజీవయ్య, పుచ్చలపల్లి సుందరయ్య... వంటి నేతల వరుసలో ఆయన ఉంటారనీ ఏపీ పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు అన్నారు. ఆదివారం స్థానిక చేనేత జౌళి శాఖ కార్యాలయంలో ప్రజా బంధు ప్రగఢ కోటయ్య జయంతి వేడుకలలో ఏపీ పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు, డి.ఆర్.ఓ మలోల, చేనేత జౌళి అధికారులు బసవరాజు, కార్మిక సంఘాల నాయకులు రుషింగప్ప,నరసింహులు, నాగరాజు, నాగార్జున, బిల్లా నాగరాజు, పుత్త ఎరిస్వామి, సదాశివం, లింగం ఆదినారాయణ, బివి.సుబ్బన్న, బండా రాజప్ప తదితరులు పాల్గొన్నారు.ముఖ్య అతిథులుగా ఏపీ పద్మశాలి సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు మాట్లాడుతూ ప్రగఢ కోటయ్య తుది శ్వాసవరకు చేనేత రంగం, చేనేత కార్మికుల సంక్షేమం కోసం తపించిన మహానేత. ఆ రంగం అభివృద్ధి కోసం పనిచేసి 'చేనేత కోటయ్య'గా పేరుపొందారు. అత్యంత నిరుపేద చేనేత కుటుంబంలో పుట్టి, నిజాయితీకి, రాజకీయాలలో నైతిక విలువలకు కట్టుబడి రాజ్యసభ సభ్యుడి వరకు ఎదిగారు. స్వాతంత్ర్యానికి ముందు, తర్వాత కూడా చేనేత రంగాన్ని బతికించడం కోసమే కోటయ్య కృషి చేశారు. చేనేత రంగం సమస్యలు పరిష్కారం కావాలంటే, ఆ రంగానికి చెందినవారు రాజకీయంగా ఎదగవలసిన అవసరాన్ని ఆయన ఆనాడే గుర్తించారు. రాజకీయంగా ఎదుగుదలలేకపోతే అటు రాజకీయాల్లో, ఇటు సమాజంలో కూడా తగిన గుర్తింపు లభించదు. ఆర్థిక బలం లేకపోయినా చేనేతలు తమ బలం చూపించగలిగితేనే, రాజకీయ పార్టీలు కూడా చేనేత వర్గాన్ని గుర్తిస్తాయి. దానిని, కోటయ్య నిరూపించారు. చట్ట సభకు వెళ్లగలిగితేనే చేనేత సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన గట్టిగా నమ్మారు. అదే నిజం కూడా.

**కూటమి ప్రభుత్వం ప్రగడ కోటయ్య జయంతిని అధికారికంగా నిర్వహించడం చేనేతల ఆత్మగౌరవం పెంచిందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ,చేనేత జౌళి శాఖ మాత్యులు సబిత గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాననీ అన్నారు.**

1946లో, ఆ తర్వాత 1952లో చీరాల కాంగ్రెస్ టికెట్ కోసం కోటయ్య తీవ్రంగా ప్రయత్నించారు. ఆర్థిక బలం లేని కారణంగా ఆయనకు కాంగ్రెస్ టికెట్ లభించలేదు. చీరాల నియోజకవర్గంలో పోటీ చేసే ధనవంతులతో ఆర్థికంగా బలహీనుడైన కోటయ్య గెలవలేరన్నది కాంగ్రెస్ అభిప్రాయం. కారంచేడులో కమ్మ రైతులు, చీరాలలో వైశ్య వ్యాపారులతో పోటీపడలేరని, వారి ఆర్థిక శక్తి ముందు తట్టుకోలేరని కాంగ్రెస్ రెండు సార్లూ కోటయ్యకు టిక్కెట్ ఇవ్వలేదు. దాంతో, 1952లో మద్రాసు శాసనసభకు జరిగిన ఎన్నికల్లో ప్రకాశం పంతులు స్థాపించిన కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ అభ్యర్థిగా కోటయ్య చీరాల నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. ఆయన నిజాయితీ, ప్రజాబలం ముందు ఆర్థిక బలం నిలవలేకపోయింది. ఊహించని విధంగా చీరాలలో ఆయన ఘన విజయం సాధించారు. ప్రత్యర్థులను మట్టికరిపించారు. కోటయ్యకు ఉన్న ప్రజాబలం ముందు అగ్రవర్ణాల వారు, ధనవంతులు తట్టుకోలేకపోయారు. అయితే, అప్పటి అగ్రవర్ణాల వారు కూడా కోటయ్య ప్రవర్తన, వ్యవహార శైలి చూసి, ఆయన అంటే అభిమానంగా ఉండేవారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఓడిపోతున్నవారు కూడా కోటయ్యకు కుర్చీ వేసి మరీ కూర్చోబెట్టారు. కోటయ్యని అందరూ అంతగా అభిమానించేవారు. శాసనసభలో కోటయ్య వాక్ చాతుర్యాన్ని చూసి సభలో సభ్యులు ఆశ్చర్యపోయేవారు. సభ ప్రారంభంలోనే ఒక రోజు దాదాపు గంటసేపు చేనేత సమస్యలపై ప్రసంగించారు. ఆయన వాగ్ధాటిని చూసి ఆనాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి చక్రవర్తుల రాజగోపాలాచారి (రాజాజీ) కాంగ్రెస్ పార్టీలో చేరితే మంత్రి పదవి ఇస్తామని ఆశ చూపించారు. అప్పటి మంత్రి మజ్జి తులసీదాసు ద్వారా రాయబారం పంపారు. నైతిక విలువలకు ప్రాముఖ్యతనిచ్చే కోటయ్య ఆ మాట విని భయపడ్డారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని విమర్శించి, మంత్రి పదవి కోసం పార్టీ మారడం భావ్యం కాదని భావించారు. మంత్రి పదవి కోసం ఆయన పార్టీ మారలేదు. ఆయన నిజాయితీకి చలించిపోయిన రాజగోపాలాచారి... "ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత మీ ప్రకాశం పంతులు ముఖ్యమంత్రి అవుతాడు. ఆయనతో చెప్పి నీకు మంత్రి పదవి వచ్చేలా చేస్తాను" అని చెప్పారు. ఆయనంటే అగ్రనేతలందరికీ అంత గౌరవం. 1952లో చీరాల నుంచి మద్రాసు శాసనసభకు ఎన్నికైన వెంటనే, చీరలు, దోవతులు.... వంటివి చేనేత మగ్గాలపైనే ఉత్పత్తి చేయాలని రిజర్వు చేస్తూ సభలో తీర్మానం చేయించారు. ఆ తర్వాత హైదరాబాద్, ముంబై, బీహార్ శాసనసభల్లో కూడా ఇదే రకమైన తీర్మానాలను ఆమోదించారు. . పద్మశాలి, దేవాంగ కులస్తులు ఆర్థికంగా నిలదొక్కుకున్నారన్న భావనతో, ఆ కులాలను బీసీల జాబితా నుంచి తొలగించాలన్న ప్రతిపాదన వచ్చినప్పుడు, కోటయ్య తీవ్రస్థాయిలో ప్రతిఘటించారు. దాంతో, ప్రభుత్వం ఆ ప్రతిపాదనను విరమించుకుంది. కోటయ్య 1952 నుండి 1972 వరకు ఉమ్మడి మద్రాసు రాష్ట్రం, ఆంధ్ర రాష్ట్రం, ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో మూడుసార్లు శాసనసభ సభ్యునిగా పనిచేశారు. 1952-1962లో రెండు సార్లు, 1967- 1972 వరకు ఎమ్మెల్యేగా ఉన్నారు. 1967లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీచేసిన ప్రగడ కోటయ్య స్వతంత్ర అభ్యర్థి కొణిజేటి రోశయ్యను ఓడించారు. ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న రోశయ్యకు రైస్ మిల్లర్లు, కారంచేడులోని కమ్మ వారు మద్దతు పలికారు. డబ్బు విచ్చలవిడిగా ఖర్చుచేశారు. అయినా, కోటయ్య విజయాన్ని ఆపలేకపోయారు. కారంచేడులో రోశయ్యకు పదివేల ఓట్లు మెజార్టీ వస్తే, ఈపురుపాలెం, చీరాల, పేరాలలో కోటయ్యకు మెజార్టీ రావడంతో విజయం సాధించారు. కోటయ్య అన్ని వర్గాల ప్రజలతో కలిసిమెలిసి తిరుగుతూ, వారి మధ్యే ఉండేవారు. జాలర్ల వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరించేవారు. అదే ఆయన బలం. ముఖ్యమంత్రి జలగం వెంగళరావు హయాంలో 1974 నుంచి 1980 వరకు ఎమ్మెల్సీగా ఉన్నారు. ఆయన వివిధ శాసనసభ ఉపసంఘాలలో సభ్యుడిగా ఉన్నారు. ఏపీ రాష్ట్ర డ్రైనేజ్ బోర్డు, జిల్లా నీటిపారుదల కమిటీలో సభ్యునిగా ఉన్నారు. మెడికల్ సెలక్షన్ కమిటీ సభ్యునిగా, ఆంధ్ర విశ్వ విద్యాలయం సెనేట్ సభ్యునిగా ప్రగడ కోటయ్య తన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించారు. 1989లో చీరాల నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున రోశయ్య పోటీ చేశారు. అంతకు ముందు రోశయ్య టిక్కెట్ కోసం ప్రయత్నిస్తుంటే, కోటయ్య తీవ్రంగా వ్యతిరేకించారు. "చీరాలలో చేనేత కార్మికులు ఎక్కువ మంది ఉంటారు. ఇది వీవర్స్ నియోజకవర్గం. ఇక్కడే వారికి పోటీచేసే అవకాశం ఉంది. వారికి ఇక్కడ అవకాశం ఇవ్వకపోతే, చట్ట సభలలో వారి సమస్యల గురించి ఎవరు మాట్లాడతారు? " అని గట్టిగా ప్రశ్నించారు. రోశయ్యకు మద్దతు పలకనని తెగేసి చెప్పారు. అయితే, అప్పటి పీసీసీ అధ్యక్షుడు మర్రి చెన్నారెడ్డి కోటయ్యని హైదరాబాద్ పిలిపించి, రాజ్యసభ ఎంపీ పోస్టు ఇప్పిస్తానని, ఆ విధంగా చేనేత వర్గాలకు జాతీయ స్థాయిలో ఉపయోగపడవచ్చని కోటయ్యకి నచ్చజెప్పారు. చివరకు కోటయ్య మద్దతుతో రోశయ్య గెలిచారు. చెన్నారెడ్డి చెప్పిన ప్రకారం కోటయ్యను రాజ్యసభకు పంపారు. 1990 నుంచి 1995లో మరణించేంత వరకు కోటయ్య రాజ్యసభ సభ్యునిగా ఉన్నారు. చేనేత రంగం అభివృద్ధికి కోటయ్య రాజ్యసభలో వెల్లడించిన అభిప్రాయాలు, సూచనలు, సలహాలను విన్న ఆనాటి ఉపరాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మతోపాటు తోటి పార్లమెంట్ సభ్యులు సైతం అబ్బురపడేవారు. సమస్యలు వివరించే తీరు, కోటయ్య ప్రసంగ ధాటి అందరినీ ఆకట్టుకునేవిధంగా ఉండేది. కోటయ్య చనిపోయిన తర్వాత కూడా రాజ్యసభలో ఆయన గురించి సభ్యులు అందరూ ప్రత్యేకంగా గుర్తు చేసుకున్నారు. 1996లో కేంద్ర ఆర్థిక మంత్రి చిదంబరం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై కొందరు ప్రసంగిస్తూ, ప్రగడ కోటయ్య బతికి ఉంటే, చేనేత రంగానికి ప్రాధాన్యత ఇవ్వని ఈ బడ్జెట్ ని చీల్చిచెండాడేవారని తలుచుకున్నారు. ఆ వ్యాఖ్యలకు సభలోని అధికార, ప్రతిపక్ష సభ్యులు అందరూ మద్దతు పలికారు. ప్రగడ కోటయ్య రొంపేరు అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేసి, చీరాల, పరిసర ప్రాంతాలలోని రొంపేరు డ్రెయిన్ పరిధిలో ఉన్న సుమారు 16,000 ఎకరాల ప్రభుత్వ భూములను 1954లో నిరుపేద రైతులకు పంపిణీ చేయించారు. కోటయ్య కృషి ఫలితంగా రాష్ట్రంలో ప్రభుత్వ భూముల పంపిణీ అప్పుడే మొదలైంది. చీరాలలోని రొంపేరు భూములలో నీటిపారుదల సౌకర్యాలు కల్పించడానికి, తోటవారిపాలెం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించడంలో కోటయ్య కీలక పాత్ర





పోషించారు. ఆ సమయంలోనే అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి "చేనేత కోటయ్య రైతు కోటయ్యగా మారిపోయారు" అని ఛలోక్తి విసిరారు. చీరాల తాలూకాలోని కుందేరు కాలువకు తూర్పున ఉన్న అనేక గ్రామాలలో వేలాది మంది పేద రైతుల ఆర్థిక ఉన్నతికి కోటయ్య తోడ్పడ్డారు. 1964లో కృష్ణా పశ్చిమ డెల్టాలో సాగునీటి భూములకు మురుగు నీటి పారుదల సౌకర్యం కల్పించాలని ఆయన పోరాడారు. ఆ సమయంలో చీరాల, బాపట్ల ప్రాంతాల్లోని సాగునీటి భూములు వరదల్లో మునిగిపోయాయి. దాని ఫలితంగా మిత్ర కమిటీని ఏర్పాటు చేశారు. అయితే, ఆ కమిటీ నివేదికను పక్కన పెట్టారు. మళ్ళీ 1969 మేలో చీరాల ప్రాంతంలో పెద్దఎత్తున వరదలు సంభవించి, పొలాల్లో పనిచేస్తున్న 2,000 మందికి పైగా ప్రజలు సముద్రంలో కొట్టుకుపోయారు. ఆ సమయంలో అప్పటి కేంద్ర నీటిపారుదల శాఖ మంత్రి డాక్టర్ కె.ఎల్.రావు చీరాలను సందర్శించినప్పుడు, కోటయ్య మిత్ర కమిటీ సిఫార్సులను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా, మురుగునీటి పారుదల సౌకర్యాలు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం నుండి రూ.3 కోట్ల రుణాన్ని అక్కడికక్కడే ప్రకటించేలా చేశారు. అప్పుడే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మురుగు నీటి సెస్ చట్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మురుగు నీటి బోర్డుని కూడా ఏర్పాటు చేశారు. కృష్ణా, గోదావరి డెల్టాలలో మురుగు నీటి సౌకర్యాల మెరుగుదల కోసం పథకాలను చేపట్టారు. చీరాల మండలం తోటవారిపాలెం పంపింగ్ స్కీమ్ కోసం ప్రగడ కోటయ్య ఎంతో కృషి చేశారు. 1962 నుంచి తోటవారిపాలెం పరిసర ప్రాంతాల్లోని కావూరివారిపాలెం, తులసీనగర్, పాలిబోయినవారిపాలెం గ్రామాలకు చెందిన వ్యవసాయ భూములకు ఇది సాగునీరు అందిస్తోంది. చీరాల సహకార స్పిన్నింగ్ మిల్లు స్థాపనకు, ప్రభుత్వం దానికి 99 ఎకరాలు కేటాయించేందుకు కృషి చేసి, దానికి వ్యవస్థాపక చైర్మన్ గా కోటయ్య వ్యవహరించారు. ఆ మిల్లు నిర్మాణానికి అప్పటి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ 1959 అక్టోబరు 13న శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత ఏ ప్రధాన మంత్రి చీరాల రాలేదు. ఆ సభలోనే చిలప నూలు ఆవశ్యకతను కోటయ్య, నెహ్రూకు వివరించారు. దాంతో, చేనేత కార్మికుల అవసరాలు తీర్చేందుకు ప్రతి జిల్లాలో చేనేత కార్మికుల ఆధ్వర్యంలోనే సహకార నూలు మిల్లులు ఏర్పాటు చేయాలని ప్రధాని నెహ్రూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించారు. చీరాల నూలు మిల్లుని 1963 ఫిబ్రవరి 13న అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి ప్రారంభించారు. ప్రగడ కోటయ్య తన స్నేహితులతో కలిసి ఆంధ్రకేసరి ప్రకాశం ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రారంభించి, దాని ఆధ్వర్యంలో దివంగత ఉమ్మిటి శివయ్య కుటుంబ సభ్యులు, వారి బంధువుల ఆర్థిక సహాయంతో చీరాలలో ఆంధ్రకేసరి ప్రకాశం జూనియర్ కళాశాలను స్థాపించారు. తరువాత దాని పేరుని ఆంధ్రకేసరి ప్రకాశం, ప్రగడ కోటయ్య జూనియర్ కాలేజీగా మార్చారు. చీరాల వి.ఆర్.ఎస్.(ప్రస్తుతం వీఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్) కళాశాల పాలక మండలి సభ్యుడుగా, దాని కోసం 60 ఎకరాలకు పైగా భూమిని సమకూర్చడంలో కోటయ్య సహాయపడ్డారు. బండ్ల వెంకటేశ్వర రావు నిర్వహణలో వేటపాలెంలో జూనియర్ కళాశాలను ప్రారంభించేందుకు దోహదపడ్డారు. వేటపాలెంలో యూఎస్ఐ (ఖఅఔవఐ రాఎష్ట్రశీశ్రీం రాఠీస్త్రుఅఐయ్‌ఆశీఅ శీట ×అఎఖు)స్థాపించారు. బంజరు భూముల పంపిణీ , చీరాల సముద్ర తీర ప్రాంతంలో సేద్యపునీటి సౌకర్యం కల్పించడం, చీరాల, గుంతకల్లు, నెల్లూరు, రాజమండ్రి తదితర పట్టణాలలో సహకార రంగంలో నూలు మిల్లుల ఏర్పాటుకు కోటయ్య ఎంతో కృషి చేశారు.ప్రగడ కోటయ్య 70వ పుట్టిన రోజు సందర్భంగా ఆయన అభిమానులు చీరాలలో పెద్దఎత్తున సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఆ సభలో పాల్గొన్న ఆనాటి ఉత్తరప్రదేశ్ గవర్నర్ బెజవాడ గోపాలరెడ్డి కోటయ్యను 'ప్రజాబంధు' బిరుదుతో సత్కరించారు. 70వ పుట్టిన రోజు అని కోటయ్య అభిమానులు రూ.70 వేలు సేకరించి ఆయనకు బహూకరించారు. అయితే, ఆ మొత్తాన్ని ఆయన స్థాపించిన జూనియర్ కాలేజీకే ఇచ్చారు. కోటయ్యకు 'ప్రజాబంధు' బిరుదు ఇచ్చిన వెంటనే అక్కడికక్కడే సార్థకం చేసి చూపించారు. వాస్తవానికి ప్రగడ కోటయ్య ఆర్థికంగా స్థితిమంతులు ఏమీకాదు. అయినా, ఆయనలోని నిజాయితీ, నిస్వార్థం, నిబద్ధత, నాయకత్వ పటిమని గుర్తించి చేనేత రంగంలోని స్థితిమంతులు, వ్యాపారులు, మాస్టర్ వీవర్లు, చేనేత కార్మికులు అందరూ ఆయనకు మద్దతు పలికారు. కోటయ్య కుటుంబం చాలా కాలం ఒక పూరి గుడిసెలోనే ఉండేవారు. ఎమ్మెల్యే అయిన తర్వాత కూడా 1960 వరకు ఆ పూరి గుడిసెలోనే ఉన్నారు. ఆయన ఇంటికి వచ్చిన నాయకులకు ఆ గుడిసె బొంగులు గుచ్చుకునేవి. అప్పుడు ఆ నాయకులు "ఏంటి కోటయ్య ఎమ్మెల్యే అయిన తర్వాత కూడా ఈ పూరి గుడిసెలోనే ఉంటున్నావు" అని అడిగేవారు. అంతటి నిజాయితీని, నిరాడంబరతను ఇప్పుడు మనం ఊహించగలమా? కోటయ్య 1960లో నిడుబ్రోలు వీవర్స్ కాలనీలో ఇల్లు కట్టుకుని అక్కడ ఉన్నారు. ఇప్పటికీ అదే ఇంట్లో వారి అబ్బాయి ఉంటున్నారు. కోటయ్య చనిపోయేనాటికి వారి ఇంట్లో ఫ్రిజ్ కూడా లేదు. అంత నిరాడంబరంగా ఆయన బ్రతికారు. అందుకే అభిమానులు ఆయనను ప్రజా బంధు ప్రగడ కోటయ్య, చేనేత కోటయ్య, చేనేత పిత, బహుజన నేత... అని కొనియాడుతుంటారు. శాసనసభలో తనకు మద్దతు పలికేవారు పది మంది కూడా లేరని, ఆర్థికంగా కూడా తాను స్థితిమంతుడిని కాదని, అంగబలం, అర్థబలం లేనందునే తనకు మంత్రి పదవి దక్కలేదని ప్రగడ కోటయ్య తన ఆత్మకథలో రాసుకున్నట్లు, ఆయన సోదరుడి కుమారుడు ప్రగడ రాధాకృష్ణ చెప్పారు. అయితే, అది ముద్రణకు నోచుకోలేదు. తన పెదనాన్న స్వయంగా రాసుకున్న పేపర్లను తాను చూసినట్లు ఆయన తెలిపారు. "రాజగోపాలాచారి సిఫారసు చేసినా అప్పటి ముఖ్యమంత్రి ప్రకాశం పంతులు నాకు మంత్రి పదవి ఇవ్వలేదు. ఆ తర్వాత నీలం సంజీవరెడ్డి కనీసం ఎమ్మెల్యే కూడా కాకుండా ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన శ్రీకాళహస్తి నుంచి పోటీ చేశారు. అప్పట్లో ఆ నియోజకవర్గ పరిధిలో వెంకటగిరి ఉండేది. వెంకటగిరిలో చేనేత కార్మికులు ఎక్కువగా ఉన్నందున, తనను అక్కడికి వెళ్లి, ప్రచారం చేసి గెలిపించమని సంజీవరెడ్డి నన్ను కోరారు. ఆయన కోరిన ప్రకారం నేను వెంకటగిరి వెళ్లి, 15 రోజులు అక్కడే ఉండి ఆయన తరఫున ప్రచారం చేశాను. ఆయన ఆ



ఎన్నికల్లో విజయం సాధించారు. అయినా, సంజీవరెడ్డి కూడా నాకు మంత్రి పదవి ఇవ్వలేదు. అంగబలం, అర్థబలం లేనందునే నేను మంత్రిని కాలేకపోయాను" అని ప్రగడ కోటయ్య స్వదస్తూరితో రాసుకున్నట్లు రాధాకృష్ణ వివరించారు. రాజకీయ నేతలు నిజాయితీగా వ్యవహరించే రోజులలో కూడా కుల బలం, అర్థబలానికి ప్రాధాన్యత ఉండేదని అర్థమవుతోంది. ప్రగడ కోటయ్య మరణానంతరం ప్రభుత్వం అప్పటి చిత్తూరు జిల్లా వెంకటగిరిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ సంస్థకు 'శ్రీ ప్రగడ కోటయ్య మెమోరియల్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ' అని పేరు పెట్టింది. భారత ప్రభుత్వ వస్త్ర పరిశ్రమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని చేనేత అభివృద్ధి కమిషనర్ పర్యవేక్షణలో నిర్వహించే దేశంలోని ఎనిమిది సంస్థలలో ఇది ఒకటి. మంగళగిరిలోని వీవర్స్ కాలనీలోని మున్సిపల్ స్కూల్ కు దామర్ల రమాకాంత రావు, ప్రగడ కోటయ్య మున్సిపల్ హైస్కూల్ అని పేరు పెట్టారు. ఇలా రాష్ట్రంలోని పలు విద్యా సంస్థలకు, కమ్యూనిటీ హాళ్లకు, ఇతర సంస్థలకు ప్రగడ కోటయ్య జ్ఞాపకార్థం ఆయన పేరును పెట్టారు. ఆయన గౌరవార్థం మంగళగిరి, చీరాల, పొన్నూరు ...తదితర అనేక ప్రాంతాల్లో ప్రగడ కోటయ్య విగ్రహాలను ఏర్పాటు చేశారు. చేనేత సంక్షేమం కోసం అహర్నిశలు పోరాడిన ప్రగడ కోటయ్య జయంతి( జూన్ 26)ని ఈ ఏడాది నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మానవ వనరుల అభివృద్ధి, విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. దీనికి సంబంధించిన జీఓ కూడా జారీ అయింది. మంగళగిరిలోని టిడ్కో ఇళ్ల వద్ద సుమారు 6 ఎకరాల్లో అద్భుతమైన పార్కు నిర్మించి, దానికి ప్రగడ కోటయ్య పేరుపెట్టడంతోపాటు ఆ పార్కులో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని మంగళగిరి శాసనసభ్యులు కూడా అయిన లోకేష్ చెప్పారు.గుంటూరు జిల్లా నిడుబ్రోలులో పద్మశాలి కుటుంబానికి చెందిన ప్రగడ వీరభద్రుడు, కోటమ్మ దంపతులకు కోటయ్య 1915, జూలై 26న రెండవ కుమారుడుగా జన్మించారు. ఆయనకు ఐదుగురు సోదరులు, ఇద్దరు సోదరీమణులు. 1931లో ఆయన నిడుబ్రోలులో తన పాఠశాల విద్య(ఎస్ఎస్ఎల్‌సీ ) పూర్తి చేశారు. మొదట వయసు తక్కువగా ఉన్నందున కోటయ్యను ఎస్ఎస్ఎల్‌సీ పరీక్ష రాయడానికి అనుమతించలేదు. దాంతో, ఓ ఏడాదిపాటు నేత నేసే తన తండ్రికి చేదోడువాదోడుగా ఉన్నారు. ఆ సమయంలోనే చేనేత గురించి ఆయన పూర్తిగా తెలుసుకున్నారు. చిన్నతనంలో నిడుబ్రోలులో ధనవంతుల కుటుంబాలకు కోటయ్య బావి నుంచి కావిడితో మంచినీళ్లు మోసుకువెళ్లి పోసేవారు. వారు కొద్దోగొప్పో డబ్బు ఇచ్చేవారు. ఎస్ఎస్ఎల్‌సీ పాసైన తర్వాత, బాపట్ల తాలూకా బోర్డులో ఆయన కొంతకాలంపాటు ఉపాధ్యాయుడుగా ఉద్యోగం చేశారు. 1931లో బాపట్లకు చెందిన ఊట్ల పుండరీకాక్షుడు కుమార్తె ఇందిరా దేవితో కోటయ్య వివాహం అయింది. ఈ దంపతులకు ఆరుగురు కుమార్తెలు, ఒక కుమారుడు.

కొడుకు వెంకట శేష శయన ఆంధ్ర విశ్వవిద్యాలయంలో బీటెక్ పూర్తి చేసి, ఎన్టీపీసీలో ఇంజనీర్ గా ఉద్యోగం చేసి రిటైర్ అయ్యారు. పడవల భారతీదేవి, వంగర శకుంతలాదేవి, ఊట్ల అనసూయ, గుర్రం విజయలక్ష్మి, దొంతంశెట్టి శ్యామలాదేవి, ఉడతా పద్మావతి ఆ దంపతుల కుమార్తెలు. పెళ్లైన కొత్తలో ఆయన చీరాలలోని ఐటీసీ(ఇండియన్ టొబాకో కంపెనీ)లో కొంత కాలం గుమస్తాగా పని చేశారు. ఆ సమయంలో వీరి కుటుంబం చీరాలకు సమీపంలోని ఈపురుపాలెంలో నివాసం ఉంది. ఆ కొద్దికాలం తప్ప ఆయన జీవితాంతం నిడుబ్రోలులోనే ఉన్నారు. చేనేత వర్గానికి ఆరాధ్యుడైన ప్రగడ కోటయ్య 1995 నవంబర్ 26న అనారోగ్యంతో గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు. చేనేత పరిశ్రమ, కార్మికులు పెద్ద దిక్కును కోల్పోయారు. చేనేత రంగానికి సంబంధించి, చేనేత కార్మికులను ఐక్యంగా నిలిపే అంతటి నేతగా ఎవరూ ఎదగలేకపోయారు.

ప్రగడ కోటయ్య నిర్వహించిన పదవులు

1948--1974 ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు

1949 అఖిల భారత కుటీర పరిశ్రమల బోర్డు చేనేత స్థాయి సంఘం కమిటీ సభ్యుడు

1950 చేనేత వస్త్రాల ఉత్పత్తికి సంబంధించి ప్రభుత్వం నియమించిన ప్రత్యేక కమిటీ సభ్యుడు.

1952--1962 శాసనసభ సభ్యుడు

1955--1956 ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు

1959 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత కార్మికుల సహకార సంఘం లిమిటెడ్ (ఆప్కాజా)కు నేపథ్యంగా నిలిచిన, చీరాల సహకార స్పిన్నింగ్ మిల్లు వ్యవస్థాపక చైర్మన్.

1962--1965 ఆల్ ఇండియా కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ ఫెడరేషన్ వైస్-చైర్మన్

1967--1972 ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభ్యుడు

1973--1975 న్యూఢిల్లీలోని నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ది ఇండస్ట్రియల్ కో-ఆపరేటివ్స్ లిమిటెడ్ చైర్మన్.

1974--1980 ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యుడు

1974--1978 ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి

1975 రాష్ట్రంలో చేనేత పరిశ్రమ అభివృద్ధికి సూచనలు, కనీస వేతనాలను నిర్ణయించడానికి ఏర్పాటు చేసిన కమిటీ సభ్యుడు

1976--1978 ఆల్ ఇండియా హ్యాండ్-లూమ్ బోర్డు సభ్యుడు

1990--1995 రాజ్యసభ సభ్యుడు





# చర్మమా.. క్షేమమా!

చలికాలం చర్మానికి గడ్డుకాలమే. వాతావరణంలో తేమశాతం తగ్గిపోవడంతో రకరకాల సమస్యలు వస్తాయి. అయితే, కొన్ని అపోహల వల్ల చాలామంది చర్మ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తారు. వాటిని దూరం చేసుకుంటే చలికాలాన్ని గట్టెక్కినట్టే.

**ఈ కాలంలో సన్‌స్క్రీన్ లోషన్ అవసరం లేదు.**

పొరపాటు! అతినీలలోహిత కిరణాలు ఏడాది పొడవునా మన చర్మం మీద ప్రభావం చూపిస్తాయి. ఈ సీజన్‌లో ఆ తీవ్రత మరింత ఎక్కువ. కాబట్టి సున్నితమైన చర్మం ఉన్నవారు, బయటికి వెళ్లే టప్పుడు సన్‌స్క్రీన్ లోషన్ రాసుకోవడం తప్పనిసరి!

**మన చర్మానికి వేడి నీటి స్నానం ఎంతో మేలు చేస్తుంది.**

తప్పు! వేడివేడి నీళ్లు చర్మం మీదున్న ఆ కాస్త తేమనూ హరిస్తాయి. కాబట్టి చలి కాలంలో, మరీ ముఖ్యంగా పొడిబారిపోయే చర్మం ఉన్నవారు గోరువెచ్చని నీటితో స్నానం చేస్తే మంచిది. ఆపై మాయిశ్చరైజర్ రాయడం వల్ల తేమ నిలిచి ఉంటుంది.

**తగినన్ని నీళ్లు తాగితే చర్మం పొడిబారదు.**

కాదు! శీతకాలంలో దాహం వేయక పోయినా, తగినన్ని నీళ్లు తాగడం మంచిదే. కానీ నేరుగా చర్మాన్ని తాకే పొడిగాలులు, హీటర్ల నుంచి వచ్చే వేడి.. చర్మాన్ని పొడిబారుస్తాయి. ఈ సమయంలో మంచి మాయిశ్చరైజర్ చాలా అవసరం.

**పెట్రోలియం జెల్లీని మించిన మాయిశ్చరైజర్ లేదు.**

ప్చ్! చవకగా, తేలికగా దొరికే పెట్రోలియం జెల్లీ వల్ల ఉపయోగం లేకపోలేదు. అది చర్మంలోని తేమ ఆవిరై పోకుండా అడ్డుకుంటుంది. అంతకుమించి చర్మం ఆరోగ్యంగా, కాంతివంతంగా ఉండేందుకు.. అదనంగా తేమ దక్కేందుకు షియా బటర్ లాంటి పదార్థాలతో కూడిన మాయిశ్చరైజర్ వాడాలి.

**పెదాలు పగిలినప్పుడే లిప్ బామ్ వాడాలి.**

లేదు! చలి ఎక్కువగా ఉన్న సమయం నుంచే లిప్ బామ్ రాయడం మొదలుపెడితే, పెదాలు పగిలేంత సమస్య


# అరబిక్ కాంతులు



ఇంటీరియర్ డిజైనింగ్ కొత్తపుంతలు తొక్కుతున్నది. రాజస్థానీ, ఎలిజబెత్ ఎరా, సంప్రదాయ.. ఇలా, అభిరుచిని బట్టి నచ్చిన గృహాలంకరణ పద్ధతిని ఎంచుకుంటున్నారు. తాజాగా, అరబ్ శైలి పట్ల చాలామంది ఆసక్తి చూపుతున్నారు. అందులోనూ దీపకాంతుల విషయంలో.. ఏరికోరి ఎంచుకుంటున్నారు. అరేబియన్ అలంకరణలో ఆర్భాటం ఉండదు. కానీ, తెలియని హుందాతనం తొంగిచూస్తుంది. కళాత్మకత కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. దీంతో ఇంటీరియర్ డిజైనర్లు దుబాయ్ నుంచి కూడా దిగుమతి చేసుకుంటున్నారు. సీలింగ్ ల్యాంప్‌లు, షాండిలియర్స్, టేబుల్ ల్యాంప్స్.. దేని అందం దానిదే. యాంటిక్ లాంతర్ల కోసమైతే ఎంతైనా వెచ్చించడానికి సిద్ధపడుతున్నారు.







# కొబ్బరితో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు

పచ్చి కొబ్బరి..! కొందరు ఈ పచ్చికొబ్బరిని చాలా ఇష్టంగా తింటారు. అల్పాహారాల్లో వేసుకునే చట్నీగా, తీపి వంటకంగా పచ్చికొబ్బరిని వినియోగిస్తుంటారు. అయితే కొంతమంది మాత్రం దగ్గు వస్తుందని, బరువు పెరుగుతామని, ఒంట్లో చెడు కొవ్వు పెరుగుతుందని భయంతో ఈ పచ్చి కొబ్బరిని దూరం పెడుతారు. మరె నిజంగానే పచ్చికొబ్బరితో ఆరోగ్య సమస్యలు వస్తాయా..? శరీరంలో చెడు కొవ్వు పేరుకపోతుందా..? అంటే.. ఆరోగ్య నిపుణులు కాదని చెబుతున్నారు. పైగా పచ్చి కొబ్బరిని తరచూ తగిన మోతాదులో తీసుకుంటే చాలా అనారోగ్య సమస్యలు దూరమవుతాయంటున్నారు. పచ్చి కొబ్బరి యాంటీ బయోటిక్‌గా పని చేస్తుందని చెబుతున్నారు. కాబట్టి పచ్చి కొబ్బరితో కలిగే ఆరోగ్య ప్రయోజనాలేమిటో ఇప్పుడు తెలుసుకుందాం..

**రోగ నిరోధక శక్తి వృద్ధి**

పచ్చి కొబ్బరిని తరచూ తింటూ ఉంటే శరీంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దాంతో శరీరం వైరస్, బ్యాక్టీరియాలతో సమర్థంగా పోరాడుతుంది. ఇన్‌ఫెక్షన్‌ల బారినపడే ప్రమాదం తప్పుతుంది.

**మంచి కొలెస్ట్రాల్ పెంపు**

పచ్చి కొబ్బరిని తరచూ తీసుకోవడం వల్ల శరీరంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. దాంతో రక్తంలో ఎలాంటి మలినాలు ఏర్పడవు. గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

**జీర్ణశక్తికి ఊతం**

పచ్చి కొబ్బరిలో పీచు పదార్థం (ఫైబర్) ఎక్కువగా ఉంటుంది. కాబట్టి తిన్న ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. దాంతో జీర్ణ సంబంధ సమస్యలు కూడా త్వరగా రావు. అలాగే మలబద్ధకం సమస్య కూడా తగ్గుతుంది.

**మెదడు ఆరోగ్యం**

తరచూ పచ్చి కొబ్బరి తినడం వల్ల మెదడు ఆరోగ్యంగా ఉంటుంది. చురుగ్గా పని చేస్తుంది. అల్జీమర్స్ లాంటి తీవ్రమైన మతిమరుపు సమస్యలు రాకుండా ఉంటాయి.

**పిల్లల ఎదుగుదలకు**

ఎదిగే పిల్లలకు పచ్చి కొబ్బరి చాలా మేలు చేస్తుంది. పచ్చి కొబ్బరితో వారికి కావాల్సిన పోషకాలు అందుతాయి. దాంతో పిల్లల్లో ఎదుగుదల చక్కగా ఉంటుంది. రక్త హీనత సమస్య తగ్గుతుంది. అలాగే చిన్న వయసులోనే ఎముకలు, కండరాలు గట్టిపడతాయి. కావాల్సిన శక్తి



Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710